తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక


# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :15 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం జులై 10, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur








## నమీబియా పర్యటనలో మోడీ

- ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



**న్యూఢిల్లీ,జూలై9(తెలుగు వెలుగు):** నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ

మిగతావి 2లో

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

- బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం




**న్యూఢిల్లీ,జూలై9(తెలుగు వెలుగు):** కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త

మిగతావి 2లో

# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా..?



- నీటి వాటాలపై మీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం
- అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

**హైదరాబాద్,9(తెలుగు వెలుగు):** తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులుబాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా..

మిగతావి 2లో



## నేనూ కష్టపడి చదవి పైకి వచ్చా...


- మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ
- మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్,9(తెలుగు వెలుగు):** తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి

మిగతావి 2లో

## పాఠశాల్లలో మధ్యాహ్న భోజనానికే కరువు

- విద్యార్థుల కడుపునింపడం గురించి ఆలోచించాలి
- విజన్ 2047 గురించి మాట్లాడుతూ..కాలక్షేపతం తగదు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,జూలై9(తెలుగు వెలుగు):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి

మిగతావి 2లో



## గుజరాత్‌లో ఘోర ప్రమాదం


- వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు
- 9మంది మృతి..పలువురికి గాయాలు

**అహ్మదాబాద్,9(తెలుగు వెలుగు):** గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల

మిగతావి 2లో

## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద..

- సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!



**శ్రీశైలం,9(తెలుగు వెలుగు):** శ్రీశైల జలా శయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. మూడు క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 80,646 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు అధికారులు విడుదల చేస్తున్నారు. జలాశయానికి బుధవారం జూరాల ప్రాజెక్టు విద్యుదోత్పత్తి

మిగతావి 2లో



## సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది

- వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు
- కాలి బూడిదై ఉంటారని వెల్లడి..కుటుంబాలకు సమాచారం

**హైదరాబాద్,జూలై9(తెలుగు వెలుగు):** సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు

మిగతావి 2లో


## కల్తీ కల్లు ఘటనలో మరొకరు మృతి

- ఐదుగురు నిర్వాహకుల అరెస్ట్
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలన్న ఈటెల



**హైదరాబాద్,జూలై9(తెలుగు వెలుగు):** కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేశ్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదు షాపులను పోలీసులు

మిగతావి 2లో




## నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

- మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా

## నమీబియా పర్యటనలో మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

(మొదటి పేజీ తరువాయి)

బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుష్యంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కడఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా 28,658 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 94,878 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 57,515 క్యూసెక్కుల వరద శ్రీశైలానికి వచ్చి చేరుతున్నది. సాయంత్రానికి 1,87,915 క్యూసెక్కుల వరద రిజర్వాయర్ చేరుతున్నట్లు డ్యామ్ అధికారులు పేర్కొన్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు. ప్రస్తుతం 882.40 అడుగుల మేర నీరున్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 201.1205 టీఎంసీల నిల్వ ఉన్నది. కుడి, ఎడమ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. వీటి ద్వారా మరో 67,299 క్యూసెక్కులు సాగర్‌కు వెళ్లున్నది.

## కల్తీ కల్లు ఘటనలో మరొకరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

సీజ్ చేశారు. మొత్తం 600 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నారు. కల్లు కాంపౌండ్‌లో మంగళవారం కల్తీ కల్లు తాగి 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. బుధవారం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) అనే వ్యక్తి మృతి చెందగా.. ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో స్వరూప అనే మహిళ ప్రాణాలు విడిచారు. అంత్యక్రియల కోసం ఆమె మృతదేహాన్ని తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. మరో 15 మంది పంజాగుట్ట నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. కల్తీకల్లు ఘటనలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) బుధవారం ప్రాణాలు విడిచాడు. వనపర్తి జిల్లా మదిగట్ల గ్రామానికి చెందిన సీతారాం, అనిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తొమ్మిదేళ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి హైదర్‌నగర్‌లో ఉంటూ సీతారాం మేస్త్రీగా పని చేస్తున్నాడు. కల్తీ కల్లు తాగి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

## నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## నేనూ కష్టపడి చదవి పైకి వచ్చా...

(మొదటి పేజీ తరువాయి)

నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు.విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

## పాఠశాల్లలో మధ్యాహ్న భోజనానికే కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండి పడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది.రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ- అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు- పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది

(మొదటి పేజీ తరువాయి)

కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్



**హైదరాబాద్,జూలై9(తెలుగు వెలుగు):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్ అయ్యారు. సన్‌రైజర్స్ హైదరాబాద్, హెచ్‌సీఏ వ్యవహారంలో సీఐడీ చర్యలు చేపట్టింది. జగన్మోహన్‌రావుతో పాటు మరో వ్యక్తిని సీఐడీ అరెస్టు చేసింది. ఐపీఎల్ టికెట్ల వ్యవహారంలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టిన సీఐడీ అధికారులు.. తాజాగా ఇద్దరిని అరెస్ట్ చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇటీవల కేసు సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. గత ఐపీఎల్ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్-హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం చెలరేగింది. మ్యాచ్ టికెట్లు కేటాయించలేదంటూ కార్పొరేట్ బాక్స్‌కు హెచ్‌సీఏ తాళం వేసింది. ఈ ఘటనతో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హైదరాబాద్‌ను వీడిపోతామని హెచ్చరించింది. అధ్యక్షుడు జగన్మోహన్‌రావుపై ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలే చేసింది. ఘటనపై గతంలో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సీఏ అధ్యక్షుడు ఒత్తిడి తీసుకువచ్చినట్లుగా విజిలెన్స్ విచారణలో తేలింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురి చేశారని నిర్ధారణ అయ్యింది.వాస్తవానికి ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు తీవ్రంగా వేధిస్తున్నాడని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఆరోపించింది. ఇలాగే చేస్తే తాము హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని హెచ్చరించింది. ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధికారులు, అధ్యక్షుడి నుంచి వేధింపులు తీవ్రమయ్యాయని.. ఇలాంటి ప్రవర్తనను సహించమని స్పష్టం చేసింది. ఇలాగే కొనసాగితే తాము వేదికను మార్చుకునేందుకు వెనుకాడబోమని.. ఉప్పల్ స్టేడియాన్ని హోం గ్రౌండ్‌గా ఎంచుకుని మ్యాచ్‌లు ఆడటం వారికి ఇష్టం లేనట్లుగా ఉందంటూ హెచ్‌సీఏ కోశాధికారికి లేఖ సైతం రాసింది. లిఖితపూర్వకంగా చెబితే హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని.. ఈ విషయంపై బీసీసీఐకి, తెలంగాణ ప్రభుత్వం, జట్టు యాజమాన్యానికి తెలుపనున్నట్లు చెప్పింది. గత 12 సంవత్సరాలుగా హెచ్‌సీఏతో కలిసి పని చేస్తున్నామని.. గత సీజన్ నుంచి మాత్రమే ఈ సమస్యలు, వేధింపులు ఎదుర్కొంటున్నట్లుగా పేర్కొంది. ప్రతి సీజన్‌లో 50 కాంప్లిమెంటరీ టికెట్లు (F12A బాక్స్) ఇస్తున్నామని.. ఈ ఏడాది వారు అదనంగా మరో 20 టికెట్లు అడుగుతున్నారని ఆరోపించింది. ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదం తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే.

## నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

- మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా




**హైదరాబాద్,జూలై9(తెలుగు వెలుగు):** భాగ్యనగరంలో ఈగల్ టీమ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు- గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు- విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పబ్‌లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు- గుర్తించారు. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు- కనుక్కున్నారు. వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ముగ్గురు పబ్బ యజమానులతో కలిసి పార్టీలు నిర్వహించినట్లు- మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పేర్కొన్నారు. ములుగులోని రిసార్ట్‌లోకి ఫ్రెండ్స్‌ని పిలిచి పార్టీలు ఇచ్చినట్లు- సూర్య తెలిపారు. కొంపల్లిలో డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ చెప్పుల మాటున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. లేడీస్ హై హీల్స్ చెప్పుల లోపల డ్రగ్స్ పెట్టి మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు నైజీరియన్స్ పార్సిల్ చేశారు. ఢిల్లీకి చెందిన నిక్కి, జెర్రీ నైజీరియన్‌లు కలిసి సూర్యకు డ్రగ్స్ పంపించినట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు.

## తెలంగాణలో రెండురోజులు వానలు..

**హైదరాబాద్,జూలై9(తెలుగు వెలుగు):** తెలంగాణలో రాగల రెండు రోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జిల్లాల్లో అక్కడ్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

గురువారం,
10 జులై 2025



## నిర్దవెల్లి గ్రామానికి డిఎంఎఫ్టీ నిధులు మంజూరు

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన షాద్ నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి.ఆమేర్**



**కేశంపేట:** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్టి) నిధులు 13.30 లక్షలు ఈద్గాకు సీసీ రోడ్డు, ఫ్లోరింగ్ నిర్మాణానికి మంజూరు అయినట్లు షాద్ నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యండి. ఆమేర్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా నిధులు మంజూరు చేయడంపై ఆయన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరేష్ మరియు మండల నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు

## గుర్తుతెలియని వాహనం ఢీ: మహిళ మృతి



**షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నిన్న రాత్రి రాయికల్ టోల్ గేట్ సమీపంలో జడ్చర్ల నుండి హైదరాబాద్ వెళ్లే ఒక గుర్తు తెలియని వాహనం మహిళని ఢీకొట్టడంతో మహిళా అక్కడక్కడ మృతి చెందింది. సంఘటన జరిగిన సమయం అందాజా 10:55 నిమిషాలు, సంఘటన జరిగిన సమయంలో అక్కడినుండి వెళ్తున్న పి భారత్ అనే వ్యక్తి 100 ఫోన్ చేసి మహిళ రోడ్డు పక్కన రక్తపు గాయాలతో పడి ఉందని పోలీసులకు తెలియజేశారు. పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తున్న పోలీసులు తక్షణమే స్పందించి అక్కడికి చేరుకొని పోలీసులు వెళ్లి చూడగా ఒక గుర్తు తెలియని మహిళ 60 నుండి 65 సంవత్సరాల మహిళ శవం రక్తం గాయాలతో పడి చనిపోయి ఉన్నది. ఆమెను చూస్తే భిక్షాటన అని చేస్తూ ఉండే విధంగా కనబడుతుంది ఆమె ఎత్తు 5.2 అడుగులు కలిగి చామన చాయ్ రంగు తెల్లటి మరియు నల్లటి వెంట్రుకలు కలిగి పసుపు రంగు గల చీర, గులాబి కలరు జాకెట్ మరియు శాలువా ధరించి ఉన్నది. శవమును షాద్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన మహిళ ఎవరికైనా తెలిసి ఉంటే వివరాలు తెలుపగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ లు సెల్: 8712568282 %శీతీ 87126 63329.

## తెలంగాణ గడ్డపై మా ఆదివాసి బిడ్డ..

**- గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు నాయక్**



తెలంగాణ గడ్డమీద ఆదివాసి బిడ్డగా ప్రజా జీవితాన్ని గడిపి నక్సలైట్ గా ప్రజల తరఫున పోరాడి ప్రస్తుతం నాయకురాలుగా ప్రజాసేవ అందిస్తున్న సీతక్క ఆదివాసి వర్గాలకు మాత్రమే కాదు ప్రతి ఒక్కరికి గర్వకారణం అని గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు అన్నారు. జన్మదిన సందర్భంగా సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన ఎంతో ధైర్యసాహసాలతో ముందుకు సాగుతూ బడుగు వర్గాల ఆశాజ్యోతి గా ఆమె వెలుగు వెలిగారని పేర్కొన్నారు. ప్రస్తుతం మంత్రిగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే శాఖలను, మహిళల్లో చైతన్యం తీసుకు రాగలిగే శాఖలను ఆమె నిర్వహిస్తుందని, ఆమె ప్రతి అడుగు ఆదర్శవంతమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీతక్క భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొంది అంచలంచలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆమె ఇలాంటి మరెన్నో జన్మదినాలను జరుపుకోవాలని రఘు పేర్కొన్నారు

## 52 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసీడింగ్ కాపీలను అధికారికంగా పంపిణీ






**సదాశివపేట జులై 9 తెలుగు వెలుగు ప్రతినిధి:** మున్సిపాలిటీ పరిపాలనాధీన ప్రాంతంలోని 52 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అధికారికంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ( టి జి ఐ ఐ సి) చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోని డి సి చైర్మన్ శ్రీ రాంరెడ్డి , హౌసింగ్ కార్పొరేషన్ డివిజనల్ ఇంజినీర్ శ్రీ మాధవ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ శ్రీమతి జె. ఉమా,అధికార పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ మునిపల్లి సత్యనారాయణ, ఇతర పురప్రముఖులు, అసిస్టెంట్ ఇంజినీర్, టౌన్ ప్లానింగ్ అధికారి, మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు. తరువాత చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పట్టణంలోని వార్డులు 11, 19, మరియు 22 లో ఎంపికైన లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, నూతన గృహ నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్సదాశివపేట మున్సిపాలిటీ

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత బీమా చెక్కు అందజేత

**● డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 9 తెలుగు వెలుగు :**వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల్ కోట మర్పల్లి గ్రామం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీ చాకలి రాజు 10 నవంబర్ 2024 నాడు 22001 ప్రీమియం కట్టి ఏ ఐ పి పాలసీ తీసుకున్నాడు 25-3-2025 నాడు దురదృష్టవశాత్తు యాక్సిడెంట్ గా చనిపోయాడు. తన భార్య నామిని చాకలి పద్మమ్మ కు శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి 11,78,088 రూపాయల చెక్కును అందచేయడం జరిగింది. మొదటి విడతగా 6,50,088 (ఆరు లక్షల యాభైయి వేయిల ఏనాభైయి ఏనామీది రూపాయలు)ఇచ్చి మిగితా మొత్తాన్నిఅమౌంట్ ప్రతినెల 3000 రూపాయలు చొప్పున 15 సంవత్సరాలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.కృష్ణారెడ్డి, డి. కృష్ణారెడ్డి,పి, అంజిరెడ్డి, ఎస్. రంగారెడ్డి డెవలప్మెంట్ ఆఫీసర్ భరత్,పాల్గొన్న బీడీమ్,బి.వినయ్ కుమార్ రెడ్డి,శివకుమార్,బీడీమ్ రామ్ చందర్,యూనిట్ మేనేజర్ కే.మమత,బీడీఈ పి.భరత్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ సిహెచ్ భరత్ అఖిల్ కావలి నర్సింలు, యన్. కుమార్,అనంత్ రెడ్డి, పోచయ్య,నరేష్,రాజేందర్ రెడ్డి,పవిత్ర,జైపాల్ రెడ్డి పరశురాం రాజు, రజిత సేల్స్ ఆఫీసర్స్ రాజయ్య లక్ష్మి ఉదయ్ కిరణ్,సి.పరమేష్, బాబు,శ్రీకాంత్ మహేందర్,నరేందర్, నవీన్,కుమార్,శ్రీనివాస్,నర్సింలు శ్వేత నవీన్ కుమార్, మహబూబ్ అలీ శ్రీనివాస్ మల్లేష్ సుధారాణి సేల్స్ ఆఫీసర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## అసెంబ్లీ అభివృద్ధికి నిధులు మంజూరు..

**● షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ వెల్లడి ● రూ. 1 కోటి 20 లక్షల 30 వేల తో 12 పనులు..**



**షాద్ నగర్ :** షాద్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం వరసగా నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తాజాగా జిల్లా మినరల్ ఫౌండేషన్ ద్వారా రూ.1 కోటి 20 లక్షల 30వేలు మంజూరు చేసినట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తెలిపారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు, బాలరాజు గౌడ్, అగునూరు బస్వం, ఇబ్రహీం, అప్పి, లింగారెడ్డిగూడెం అశోక్ లతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరైన నిధుల ద్వారా చౌదరిగుడా మండలంలో రెండు, కేశంపేట మండలం లో నాలుగు, ఫరూక్ నగర్ మండలంలో ఒకటి, నందిగామ మండలంలో మూడు చొప్పున పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. చౌదరిగుడా మండలంలో రావిర్యాల పాఠశాలకు రూ. 30 లక్షలతో అదనపు భవనాల నిర్మాణం, జగ్గిరెడ్డి ఘనపూర్ లో రహదారి నిర్మాణం, కేశంపేట మండలంలో రూ. 20 లక్షలతో భవన నిర్మాణం, నిడదవెల్లిలో ఒక్కో రహదారికి ఐదు లక్షల చొప్పున రెండు రహదారులతో పాటు, ఈద్గా మరమ్మతులు, ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో రూ. 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, నందిగామ మండలంలో కుమ్మరి కుంట- వీర్లపల్లి మధ్యన సిసి రోడ్డు నిర్మాణం, అంతిరెడ్డి గూడ-అప్పారెడ్డి గుడాల మధ్య మరో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెడతామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో ఆదివాసి కాంగ్రెస్ గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, చౌదరిగుడా మండల అధ్యక్షులు రాజు, సీనియర్ నేత అగ్గనూర్ బస్వం, మధురాపూర్ నాయకులు పుల్లారెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, పట్టణ సీనియర్ నాయకులు మురళీమోహన్ అప్పి తదితరులు పాల్గొన్నారు..

## సర్పన్‌పల్లి ప్రాజెక్టు చుట్టూ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న రిసార్ట్‌లపైన చర్యలు తీసుకోవాలి

**● సిపిఐ,సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ ● సర్పన్‌పల్లి ప్రాజెక్ట్‌ను సందర్శించిన సిపిఐ,సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 9 తెలుగు వెలుగు:**సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకురాలు వై గీత ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పన్‌పల్లి ప్రాజెక్టు వద్ద అధికారుల నిర్లక్ష్యంతో ఇద్దరు మహిళ పర్యటకుల ప్రాణాలు బలి తీసుకున్నా రిసార్ట్ నిర్వాహకుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ రిసార్ట్ సీజ్ చేయాలి. ఇక్కడ నామమాత్రంగా రిసార్ట్ క్లోజ్ అని బోర్డు తగిలించారు కానీ అది ఏ అధికారి ధ్రువీకరించి మూసివేశారు అనేది క్లారిటీ లేకుండా ఉన్నది. ఇప్పటివరకు ఈ సంఘటన పట్ల ఎలాంటి చర్యలు తీసుకున్నరు అనేది ప్రభుత్వ అధికారులు బయట పెట్టలేదు రిసార్టు నిర్వాహకులు మాత్రం యధావిధిగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తూ ఫోన్లోనే సంప్రదిస్తూ వాళ్ళ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ప్రాజెక్టును సందర్శించడానికి వచ్చిన కమ్యూనిస్టు పార్టీల బృందం ముందే పర్యటకులొచ్చి మా ముందే గేటు ముందు వెయిట్ చేసి చాలాసేపటి తర్వాత వాళ్ళని పక్కకు పంపించి ఇక్కడ ఏం జరుగుతలేదన్నట్లు మేనేజ్ చేసిన విధానం చూస్తుంటే ఎన్ని ప్రాణాలు పోయినా ప్రాణాల కన్నా లాభాలకే విలువిస్తూ ఇక్కడ ఏమి జరుగుతలేదు మాకు ఎలాంటి సంబంధం లేదు అన్నట్లుగా లాభాల వేటలో ఉన్న రిసార్ట్ నిర్వాహకులకు ప్రభుత్వం నుండి అన్ని రకాల అండదండలు ఉన్నాయి అనేది అర్థం అవుతుంది. ప్రభుత్వ అధికారులు నామమాత్రంగా కాకుండా పటిష్టంగా పర్యవేక్షణ చేసి సర్పన్‌పల్లి ప్రాజెక్టు చుట్టూ ప్రభుత్వ భూములలో కొనసాగుతున్న రిసార్టులన్నింటిని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఐ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇతర కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో రిసార్ట్స్ లను ముట్టడిస్తామని అన్నారు. సిపిఐ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఇందురుపాటి గోపాల్ రెడ్డి, బి మల్లేష్ ,మాదారం వెంకటేష్ , పీర్ మహమ్మద్, మునీర్ లు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి సమస్య తీర్చాలని కమిషనర్‌కు వినతి పత్రం




**సదాశివపేట జూలై 9 తెలుగు వెలుగు ప్రతినిధి** పట్టణంలోని 16వ వార్డు గొల్ల కేరి లో దాదాపు రెండు నెలల నుండి నాలుగు బోర్లు పనిచేయడం లేదని గతంలో మునిసిపల్ అధికారులకు వినతి పత్రం అదేవిధంగా 10 రోజుల క్రితం ఏఈ గారికి నీటి సమస్య ఉందని ఫోటో తీసి మరి చూపించిన అధికారులు పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ 16 వార్డ్ ఇంచార్జ్ గుజ్జరి శంకర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో బోనాల పండుగ అదేవిధంగా శ్రావణమాసం పండుగలు వస్తున్న సందర్భంగా నల్ల నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, వీలైనంత త్వరలో నాలుగు బోర్లు రిపేర్ చేయించి ప్రజల నీటి అవసరాలను తీర్చాలని కోరారు. అదేవిధంగా గొల్లకేరిలో దాదాపు 15 వీధి దీపాలు కూడా వెలగడం లేదని, వెంటనే వీధి దీపాలు వెలిగేలా మరమ్మతులు చేయించాలని కోరారు. ముఖ్యంగా ఎంఆర్ఎఫ్ నర్సింలు, మరియు గుజ్జరి మాణిక్ రావు ఇంటి దగ్గర ఉన్న ప్రభుత్వ బోర్డు నుండి అక్రమంగా రోడ్ కింద నుండి పైపు వేసుకొని తన ఇంట్లో నీటిని వాడుకుంటున్న చింతా గోపాల్ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

## చౌలపల్లిలో గొర్రెల మందపై కుక్కల దాడి: రూ.2 లక్షల నష్టం

**● బాధిత రైతు ఎలిగపల్లి కృష్ణయ్యను పరామర్శించిన అందే బాబయ్య..**



**కేశంపేట :** కేశంపేట మండలంలోని చౌలపల్లి గ్రామ శివారులో మంగళవారం అర్ధరాత్రి ఘటన చోటుచేసుకుంది. రైతు ఎలిగపల్లి కృష్ణయ్య వ్యవసాయ పొలంలో ఉన్న గొర్రెల మందపై మోసుకువచ్చిన కుక్కల గుంపు అకస్మాత్తుగా దాడి చేయడంతో మొత్తం 21 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటనలో రైతుకు సుమారుగా రూ.2 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న బీజేపీ షాద్‌నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య గారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత రైతు కృష్ణయ్యను పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్, రోళ్ళ రఘురాములు గౌడ్, పద్మ కృష్ణయ్య, కేశంపేట మండల అధ్యక్షురాలు రోళ్ళ రాధిక గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి రెడ్డి, కంచుకోట నర్సింలు ఎస్. నర్సింహులు, రమేష్, ఆవుల శ్రీశైలం, వెంకటేష్, గడిగే లక్ష్మయ్య, ఎస్. సాయి రామ్, పీ. సాయి రామ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇలాంటి ఘటనల వల్ల రైతులు తీవ్ర నష్టాల్లోకి వెళ్లిపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే సహాయాన్ని ప్రకటించి బాధిత రైతుకు న్యాయం చేయాలి” అని డిమాండ్ చేశారు. పశువైద్య శాఖ తక్షణమే స్పందించి గ్రామంలో చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉన్న కోళ్లఫారాలే ఈ పెంచి పోషిస్తున్నాయని కోళ్లు చనిపోతే బహిరంగ ప్రదేశాల్లో పడేయటం వలన వాటిని తిని జంతువుల పై దాడి చేస్తున్నాయని మనుషులు మీద దాడి మనం పేపర్లలో రోజు చూస్తూనే ఉన్నామని దయచేసి వాటిపై చర్యలు తీసుకోవాలని రైతులను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని వారు అన్నారు.

# షాద్ నగర్‌లో ఘనంగా విశ్వబ్రాహ్మణ సంస్కృతిక చైతన్య యాత్ర..

**షాద్ నగర్:** విశ్వబ్రాహ్మణ సాంస్కృతిక చైతన్య యాత్రలో భాగంగా 2025 జూలై 6 నుంచి 27వ తేదీ వరకు హైదరాబాద్ ఎల్.బీ.నగర్ చౌరస్తా నుండి కడప జిల్లాలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం వరకూ జరిగే 450 కిలోమీటర్ల పాదయాత్ర నిన్న సాయంత్రం షాద్‌నగర్ చేరుకుంది. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా షాద్‌నగర్ విశ్వకర్మ సంఘం నాయకుల ఆధ్వర్యంలో యాత్రికులకు ఘన స్వాగతం పలికారు. పాదయాత్రికులు షాద్‌నగర్ సమీపంలోని ఫరూక్‌నగర్ బ్రహ్మం గారి ఆలయంలో బస చేయగా, నేడు విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర 450 కిలోమీటర్ల పాదయాత్ర ఈరోజు ఉదయం షాద్నగర్ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రారంభమైంది దీనికి మున్సిపల్ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు. విశ్వబ్రాహ్మణుల ఆర్థిక స్థావలంబనకు రాజకీయ సామాజిక సాధికారతకు కృషి చేసేందుకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఈ పాదయాత్ర నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా విశ్వనాధుల పుష్పగిరి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం నాలుగు వందల సీట్లను కేటాయించి అన్ని పార్టీలు విశ్వబ్రాహ్మణులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని ఈ పాదయాత్ర ముందుకు నడుస్తోంది.



విశ్వబ్రాహ్మణుల ఆకలి చావులు ఆత్మహత్యలు ఇకపై ఉండకూడదు అంటే మనందరం సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణను రూపొందించుకొని ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణుడికి లబ్ధి చేకూరేలా మనం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాల అమలు జరిగేటట్లు ప్రతి నిరుపేద విశ్వబ్రాహ్మణుడికి న్యాయం జరిగేట్లు మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.బుధవారం పునఃయాత్ర ప్రారంభించిన్నారు. భోజన సదుపాయాలు కూడా అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ యాత్ర లక్ష్యం %-% విశ్వకర్మ పూర్వ వైభవాన్ని, రాజకీయం, సామాజిక సాధికారతను, మరియు ఆధ్యాత్మిక స్వాభిమానాన్ని తిరిగి పొందే విశ్వకర్మ యువ నాయకత్వాన్ని సమష్టిగా నెరవేర్చడం జరిగింది. షాద్ నగర్ వడ్రంగి సంఘం, జానంపేట వీరబ్రహ్మేంద్రస్వామి భజన మండలి హనుమాన్ భజన మండలి మరియు శ్రీ కళాజ్యోతి సంస్థ షాద్నగర్ వారు వీర బ్రహ్మేంద్ర స్వామి వారి భజన కీర్తనలు చేసుకుంటూ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం వరకు మరియుదేవలయం నుండి పట్టణంలో జయశంకర్ ఆచార్య విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారని కళాకారులు రమేశ్ విశ్వకర్మ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమ్మదనం సుధాకర్ ,డా..రంగనాథం గబాలబ్రహ్మ చారి,నరేష్ చారి, వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం జానంపేట కమిటీ మెంబెర్స్ విశ్వకర్మ వడ్రంగి సంఘం అధ్యక్ష శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు రవి చారి, గద్వాల్ భీమయ్య చారి, వేణు చారి వీరాచార్యులు మాధవాచారి రాజేష్ చారి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేశారు.

## ఆత్మీయ సమ్మేళనం..


**- అక్షరదాతలకు సత్కారం..**



చదువులమ్మ చెట్టు నీడలో అక్షరాలు నేర్చుకున్న విద్యార్థులు తాము చదువుకున్న కళాశాల జ్ఞాపకాలను మరోసారి నెమరు వేసుకున్నారు. నాగులపల్లి పరిధిలోని స్వదేశీ రిసార్ట్స్ ఎందుకు వేదికగా మారింది. పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల లో 1996-98 మధ్యన చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. విద్యార్థులుగా తమ జీవిత అనుభవాలను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్, అధ్యాపకులు మనోహర్ రెడ్డి, రామారావు, రవీందర్ రెడ్డి, రత్న ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులు వారిని ఘనంగా సత్కరించి ఆశీస్సులను అందుకున్నారు. ఆద్యంతం ఆసక్తిగా సాగిందని తమ చిన్ననాటి జ్ఞాపకాలు, అధ్యాపకులతో అనుభవాలను గుర్తు చేసుకున్నామని ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపారు. పూర్వ విద్యార్థులైన "మొబైల్ అడ్డా యజమాని నవీన్ కుమార్", ఆర్.ఎన్. రామారావు, హరి, కజ్జం సతీష్ తదితరులు పాల్గొన్నారు

# కంపెనీలు అన్నారు... ఖతం చేస్తున్నారు..!

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఆగ్రహం
- గత ప్రభుత్వ పెద్దల అండదండలనీ ఆరోపణలు
- రైతుల నుంచి అతి తక్కువకు కొనుగోలు..
- ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ పెట్టిన వైనం..
- 23 ఏళ్లు దాటిన కనిపించని పరిశ్రమలు..
- రూ.106 కోట్ల ప్రోత్సాహక సబ్సిడీ
- రూ. 12 కోట్ల రుణాలతో కుచ్చుటోపి
- 142 ఎకరాల భూమి స్వాహా.. రోడ్డున పడ్డ 48 మంది రైతులు..
- టెక్స్ టైల్ పార్క్ పేరిట భూమాయ..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్న చేగూరు, నర్సప్ప గూడ రైతులు
- ప్రభుత్వం కేటాయించిన భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం..



**షాద్ నగర్ :** కంపెనీలు తెస్తామన్నారు.. ఉద్యోగాలు ఇస్తామన్నారు.. గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు.. పిల్లలకు భవిష్యత్తు కల్పిస్తామన్నారు.. అది నమ్మిన అమాయక రైతుల భూములను ఆనాటి ప్రభుత్వాలు అతి తక్కువ ధరకే భూములు కట్టబెట్టారు.. 100 కోట్లకు పైగా ప్రభుత్వ సబ్సిడీలను కూడా అందుకున్న ఇక్కడి సొసైటీ సభ్యులు రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం ఏకంగా 142 ఎకరాల భూమికి ఎసరు పెట్టారు.ఈ వ్యవహారంపై స్థానిక పేద రైతాంగం తమను దారుణంగా మోసం చేశారని మా భూములను అప్పనంగా కాజేసి ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపిస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే విలపల్లి శంకర్ కు బాధితులు వినతిపత్రం సమర్పించారు.నందిగామ మండలం చేగూరు, నర్సప్పగూడ గ్రామాల మధ్యన చేనేత అభివృద్ధికై "టెక్స్ టైల్ పార్క్" ఏర్పాటు చేస్తామని రెండు దశాబ్దాల క్రితం హడావిడి చేసిఇప్పుడు సదరు భూములను రియల్ వ్యాపార కేంద్రంగా మార్చిన వైనంపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టెక్స్ టైల్ పార్కు వెనుక కథ ఇది. పూర్తి వివరాల్లోకి వెళితే.. **సేకరించారు ఇలా..** 2002 సంవత్సరంలో అప్పటి పూర్వ పాలమూరు జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత నందిగామ మండలంలోని చేగూరు, నర్సప్పగూడ ప్రాంతంలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు సందడి మొదలైంది. ఇక్కడ 142 ఎకరాలలో ఈ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సంకల్పం. దీనికి అప్పటి కేంద్ర ప్రభుత్వం 106 కోట్ల సబ్సిడీ, 12 కోట్ల రుణాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఇక్కడ పరిశ్రమలు నిర్మించేవారు ఓ సొసైటీని ఏర్పాటు చేసుకొని పద్మశాలిల అభివృద్ధి కోసం రైతుల నుండి భూసేకరణ మొదలుపెట్టారు. భూసేకరణ విషయంలో వీరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం తరఫున రైతులకు నోటీసులు ఇచ్చారు.రైతులకు భూములు ఇవ్వాలని బలవంత పెట్టి ఆనాటి ప్రభుత్వాలు భయపెట్టాయి. రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారి పిల్లలకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి అందుకు శిక్షణ, అనంతరం సర్టిఫికెట్లను కూడా అందజేశారు. తమ పిల్లల బతుకులు బాగుపడతాయి అన్న ఉద్దేశంతో రైతులు తమ భూములను తక్కువ ధరకు అందించారు. ఇప్పుడు కోట్ల విలువ చేసే ఈ భూములు అప్పట్లో 30 నుంచి 80 వేలకు ఎకరం చొప్పున కొనుగోలు చేశారు. కొంతమంది ఇక్కడ షెడ్లు కూడా వేశారు. కట్ చేస్తే.. **చెక్ పెట్టారు ఇలా..** 23 ఏళ్లు గడిచిపోయింది.. ఒక్క పరిశ్రమ కూడా ఇక్కడ ఏర్పాటు కాలేదు.. పిల్లల ఉద్యోగ వయసు కూడా దాటిపోయింది.. ఒక్కరికి ఒక ఉద్యోగం కూడా దక్కలేదు.. కాలక్రమమేణా ఈ భూముల మీద గత ప్రభుత్వ హయాంలో కొందరు నాయకులు కన్నేశారు. ఈ భూములను గుట్టుచప్పుడు కాకుండా విక్రయించాలని కన్నేసిన కొంత మంది రాష్ట్రస్థాయి అగ్రనాయకులు సభ్యుల నుంచి ఈ భూమిని తమ వశం చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. క్రమంగా అనుకూల, వ్యతిరేక వర్గాలతో సొసైటీ రెండు భాగాలుగా చీలిపోయింది. దీంతో అసలు గొడవ మొదలైంది. ప్రస్తుతం ఈ భూమి కోసం రెండు వర్గాలు గొడవ పడుతుండడం గమనార్హం. మొత్తానికి ఈ రెండు వర్గాలు కూడా పరిశ్రమల కోసం కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రంగంలోకి దిగినట్లు స్పష్టమవుతుంది. **మా పరిస్థితి ఏంటి మహాప్రభో..** అంటూ ఈ భూమి వ్యవహారంలో రైతులు ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి శిక్షణ కూడా ఇచ్చి 23 ఏళ్లు గడిచిన ఇప్పటిదాకా పరిశ్రమ ఏర్పాటు చేయలేదని, తమ భూములు తమకు ఇచ్చేయాలని రైతులు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో ఆందోళనకు కూడా దిగిన రైతులు బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్నారు. గతంలో జరిగిన వ్యవహారమంతా ఆయన దృష్టికి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ప్రభుత్వాల సాక్షిగా రైతుల భూములను ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకోవడం ఎప్పుడూ చూడలేదని, ఈ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం సిఫార్సుతో భూములు కొని, ప్రభుత్వం దగ్గర రుణాలు, సబ్సిడీలు పొంది ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం లోకి దిగడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేని కోరుతున్నారు. **ఇది అత్యంత దారుణం: ఎమ్మెల్యే శంకర్** అమాయకులైన రైతులకు ఆశలు చూపి తమకు వ్యవసాయ ఆధారమైన భూమిని ఇలా అడ్డగోలుగా దోచుకోవడం సరైన చర్య కాదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రైతుల నుండి స్థానిక క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం తీసుకున్న ఆయన రైతులతో, మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయంలో రైతులకు చాలా పెద్ద అన్యాయం జరిగిందని, భూముల సేకరణ ద్వారా వారి నోటి దగ్గర కూడు లాగేసారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కుట్ర వల్లనే ఇది జరిగిందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పెద్దల కుటుంబంలోని ఓ నాయకురాలికి సంబంధించిన వ్యక్తి దీనికి బినామీ అంటూ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి బాధితులకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు సంబంధించిన వివరాలను సేకరించడానికి ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకుడు పీ. రఘునాయక్ కు ఎమ్మెల్యే శంకర్ బాధ్యతలు అప్పజెప్పారు

# ఢిల్లీలో టీవీ9 శివకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేత శ్రీవర్ధన్ రెడ్డి

షాద్ నగర్ టీవీ9 రిపోర్టర్ శివకుమార్ కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఢిల్లీలో బుధవారం ఏపీ భవన్ లో కలుసుకున్న వీరు టీవీ9 శివ జన్మదిన పురస్కరించుకొని బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా పనుల నిమిత్తం ఢిల్లీ వెళ్లిన శ్రీ వర్ధన్ రెడ్డి అదే విధంగా ఇతర పనులపై వెళ్లిన టీవీ9 శివ అక్కడ యాదృచ్ఛికంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంతో ఆప్యాయతతో టీవీ9 శివ జన్మదినని తెలుసుకొని వెంటనే ఆయనకు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం..



# కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ మంత్రి జయంత్ చౌదరిని కలిసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



ఈరోజు ఢిల్లీ లో కేంద్ర నైపుణ్య అభివృద్ధి మరియు పారిశ్రమిక శీలత శాఖ మంత్రి వర్యులు శ్రీ జయంత్ కుమార్ చౌదరిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీకి నాయకత్వం లో స్కిల్ డెవలప్మెంట్ కోసం అనేక కార్యక్రమాలను చేపట్టిందని,గత ప్రభుత్వాలు వాటిని వినియోగించుకోలేకపోవడం వాళ్ళ ఎంతో మంది నష్టపోయారని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. అదేవిదంగా తెలంగాణ రాష్టం లోని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు..



# వివి నగర్లో సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లో గల కమల ప్రసన్న నగర్ కాలనీలో రూ. 25 లక్షల వ్యయంతో జరుగుతున్న సిసి రోడ్ పనులను కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బుధవారం పర్యవేక్షించారు. రోడ్డు పనుల నాణ్యతను కాపాడుతూ, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఏ ఈ నిఖిల్ ,వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ శేఖర్,రాము,బండప్ప తదితరులు పాల్గొన్నారు.

## మా తెలంగాణ తెలంగాణ ఉక్కు మహిళ "మా సీతక్క"..

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



దేశ చరిత్రలో మహిళా ప్రధానిగా అత్యంత సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని ఉక్కు మహిళగా పేరుపొందిన ఇందిరా గాంధీలా తెలంగాణలో సాహసమే జీవితంగా ముందుకు సాగిన ఉక్కు మహిళ సీతక్క అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. సీతక్క జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన ఆమె గురించి మాట్లాడుతూ ఆదివాసి కుటుంబంలో పుట్టి ఉద్యమ బాట పట్టి, తర్వాత కాలంలో కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకురాలుగా ఎదిగిన ఆమె ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. నిస్వార్థ నేతగా నిత్యం ప్రజలలో ఉండే నాయ కురాలిగా ఆమె చరిత్రలో తనదైన ముద్ర వేశారని అన్నారు. ఆమె మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా ఉండడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు. కమ్మదనం- గంట్ల వెల్లి రెండు లైన్ల రహదారి ప్రారంభోత్సవానికి ఆమె ఇక్కడికి రావడానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు. ఆమె నిత్యం ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు

## అణగారిన ప్రజల చైతన్యం మంత్రి సీతక్క

- షాద్ నగర్ మైనార్టీ కాంగ్రెస్ నేత మహమ్మద్ ఇబ్రహీం



అణగారిన ప్రజల్లో చైతన్యం కోసం రాజకీయాల్లో చేరడానికి ముందు పదిహేనేళ్లకు పైగా మావోయిస్టుగా అజ్ఞాతవాసం గడిపిన మాజీ నక్సలైటు నాయకురాలుగా నిత్యం ప్రజా చైతన్యం కోసమే పాటుపడుతూ పేదలకు అండగా నిలిచిన మహిళల్లో అగ్రగన్యురాలు మంత్రి దాసరి సీతక్క అని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం అన్నారు. మంత్రి సీతక్క జన్మదిన సందర్భంగా మహమ్మద్ ఇబ్రహీం ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనగానిన ప్రజల మాటగా బాటగా మంత్రి సీతక్క ఉన్నారని ఆమె ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఇబ్రహీం కోరారు. తెలంగాణ ఉక్కు మహిళగా మంత్రి పేద ప్రజల గుండె ధైర్యం అని ఆమె రాజకీయంగా మరింత రాణించాలని ఆయన ఆకాంక్షించారు..

## బిఆర్ఎస్ నాయకుడు కట్టెల వేణుకు శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు మధు

షాద్ నగర్ పట్టణ గాంధీనగర్ బిఆర్ఎస్ నాయకుడు కట్టెల వేణుకు శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు మధు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గాంధీనగర్ కాలనీలోని వేణు స్వగృహంలో జరిగిన జన్మదిన వేడుకల్లో యువ నాయకుడు మధు తదితర మిత్ర బృందం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిపారు. కేక్ కట్ చేసి పూల మొలలు శాలువాలతో వేణును సత్కరించారు. మంచి మనసుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ కాలనీలో తిరుగులేని నాయకుడిగా పేరు సంపాదించి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా మధు కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని రాజకీయంగా ఎంతో అభివృద్ధి సాధించాలని మధు కోరారు.



# కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలి

- 12గంటల పని విధానం రద్దు చేసి 8గంటల పని విధానం అమలు చెయ్యాలి
- ఉద్యోగ కార్మిక సంఘాలు డిమాండ్







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 9 తెలుగు వెలుగు:**వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీ చౌరస్తా నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి అనంతరం ఆర్డిఓ కార్యాలయం ముందు ఆరు మహిపాల్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన సభా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు భూముల కృష్ణయ్య, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వై గీత, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నేడు దేశవ్యాప్తంగా పిలుపులో భాగంగా వికారాబాద్ లో భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. కార్మిక వర్గం సమరసిల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను, ముందుకు తీసుకువచ్చి పారిశ్రామిక సంబంధాల కోడ్ ట్రేడ్ యూనియన్ లో ఉద్యోగుల కార్మిక సంఘటితశక్తిని బలహీన పరుస్తున్నది లేబర్ కోడ్ ల ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండిషన్లు మార్చాలనుకుంటే ముందస్తు నోటీస్ ద్వారా తెలియజేయవలసిన అవసరం లేదు పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలు అయితే 300 మంది లోపు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండా యదేచ్ఛగా కార్మికుల్ని తొలగించుకోవచ్చనే పేర్కొన్నారు కార్మికులు తమ యూనియన్ నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు కార్మికులకు గల స్వేచ్ఛను ఆంక్షలు విధిస్తున్నది ట్రేడ్ యూనియన్ల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ లను కఠిన తరం చేస్తున్నది కార్మికులు సమ్మె చేయడం సాధ్యం కాకుండా ఆంక్షలు విధిస్తున్నది సామాజిక భద్రత కోడ్ అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతం తగ్గిస్తున్నది ఒక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈపీఎఫ్ నుండి మినహాంపు పొందేందుకు ప్రభుత్వానికి అధికారమిచ్చింది అంటే ఈ కోడ్ అమలు అయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం తొలగించడమే కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే స్కీమ్ వర్కర్ల అయిన అంగన్వాడీ ఆశ మద్దన భోజనం లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐ ఈ కోడ్లలో అనుమతించకపోవడం చాలా అన్యాయం యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈపీఎఫ్ను బలహీన పరుస్తున్నారు దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత కార్మిక వర్గం పై ఉన్నది ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ మొత్తం చర్యల ద్వారా కార్మిక వర్గ రైతంగా వ్యవసాయ కూలీల ఐక్యతకు ఇచ్చిన%శీ% చేసే చర్యలకు ప్రతిఘటించేందుకు, నేడు దేశవ్యాప్తంగా రాష్ట్రంలోని అన్ని కేంద్రాలలో నిరసనలు చేయడం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 12 విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించేందుకు పాటుపడాలని లేనిచో అన్ని వర్గాల ప్రజలను అన్ని రంగుల కార్మికులను ఏకం చేసి రాబోయే కాలంలో అన్ని పార్టీలు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు సిద్ధమవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ బిఆర్టియు ఐఎఫ్టియు ఏఐటీయూసీ కార్మిక సంఘాలు,ఈ సమ్మెకు మద్దతుగా టి ఎస్ టి ఎఫ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం కెవిపిఎస్ సామాజిక సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అనసూయ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్, ఉద్యోగ కార్మికులు అంగన్వాడి ఆశ గ్రామపంచాయతీ మున్సిపల్ , వి ఆర్ ఏ లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్,నాయకులు,ఎల్ఐసి ,ఎలక్ట్రిసిటీ, రైల్వే ,ఆటో ట్రాన్స్పోర్ట్ యూనియన్ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు రక్షణ చట్టాలను తీసుకురావాలి

- షాద్ నగర్ మెయిన్ స్ట్రీమ్ మీడియా గౌరవ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కెపి
- సమ్మెకు మద్దతు తెలిపిన తెలిపిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్..
- వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు సరికాదు
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకుల డిమాండ్....
- షాద్ నగర్‌లో సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని భారీ ర్యాలీ







**షాద్ నగర్:** దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని షాద్ నగర్ డివిజన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు అన్నారు. జర్నలిస్టుల ఆయా రెండు చట్టాల రద్దును నిరసిస్తూ సార్వత్రిక సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, మెయిన్ స్ట్రీమ్ మీడియా గౌరవ అధ్యక్షులు ఎండి ఖాజాపాషా (కెపి) సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపారు. బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సార్వత్రిక సమ్మె సభలో ఫెడరేషన్ జర్నలిస్టు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తేవడం జరిగిందన్నారు. అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు. అటువంటి చట్టాలను 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్ట్ ల పరిస్థితులు దఅష్టి లో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని, అలాగే ఉద్యోగ భద్రతతో పాటు వేతనాలు చెల్లింపులు, దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని, అందువల్లే మీడియా కమిషన్ ఏర్పాటును తాము ఎప్పటినుంచో స్వాగతిస్తున్నామన్నారు. వీటితో పాటు అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీల్లో కూడా జర్నలిస్టుల సంఘాలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర గౌడ్ నరేష్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్ నరసింహారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు సీనయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సార్వత్రిక సమ్మెకు కాంగ్రెస్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం మద్దతు తెలిపారు. అదేవిధంగా షాద్ నగర్ లో పెద్ద ఎత్తున జరిగిన సార్వత్రిక సమ్మె ర్యాలీలో పెద్ద ఎత్తున అనేక కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బిస సాయిబాబు, గిరిజన సంఘం జిల్లా నేత ఈశ్వర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేత శ్రీను నాయక్, నాటుకో ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి నాయకులు గణేష్ మల్లేష్ సత్యం కోటేశ్వరరావు మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం యూనియన్ నాయకులు శ్రీలత సుమలత మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు యాదయ్య యాదమ్మ రాజు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాధిక సరిత లక్ష్మి అనిత ఆర్పి యూనియన్ నాయకులు అనిత సెకండ్ ఏఎన్ఎం నాయకురాలు అరుణ, నవనీత, అలివేలు, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు జయమ్మ నాయకులు సరిత సిఐటియు నాయకులు చంద్రమౌళి కురుమయ్య రాజు, మహమ్మద్ బాబు జిల్లా కార్యదర్శి నరసింహులు గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీను నాయక్ డివిజన్ నాయకులు వెంకటేష్ రైతు సంఘం నాయకులు పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు సేవించి అస్వస్థత గురైన బాధితులను నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాలనుసారం బుధవారం హైదర్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్, వెంకటేష్ యాదవ్ ,షేక్ షరీఫ్ , ఎండి కలీంతో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు కలిసి బాధితులని పరామర్శించారు. ఈ సందర్భంగా రంగారావు నిమ్స్ వైద్యులతో మాట్లాడగా వారు 25 మంది ఐసీయూలో అడ్మిట్ ఉన్నారని వారి పరిస్థితి నిలకడగా ఉందని, కాకపోతే క్రియాటిన్ లెవెల్స్ 4 నుంచి 6 మధ్యలో ఉండటం ఆందోళనకరమని ఇద్దరికీ డయాలసిస్ జరుగుతుందని తెలియజేశారు. కేవలం మెరుగైన వైద్యం మాత్రమే కాదు బాధిత కుటుంబాలకి ,చనిపోయిన వారి కుటుంబాలకి కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ఇందుకు కారణమైనటువంటి వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంత మాత్రమే కాకుండా హాస్పిటల్లో అడ్మిట్ కానీ వారు అనేకులు ఉన్నారని, అలాంటి వారిలో ఇంట్లోనే మరణించిన హైదర్ నగర్ స్వరూప కూడా ఒకరని ఆయన తెలియజేశారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## అంబటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఈటల రాజేందర్ ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ మామ రాములు(85) చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను బుధవారం మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పరామర్శించారు. స్థానిక బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఈటెల రాజేందర్ రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బి రాందాస్ గౌడ్ నియామకం...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ చెందిన పి. రాందాస్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాందాస్ గౌడ్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న నాకు టీపీసీసీ గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోసంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ఎల్ల వేళలా కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావటానికి కృషిచేసిన పిసీసీ అధ్యక్షులు, పార్టీ సీనియర్లకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియాజేశారు.

## గాంధీభవన్లో పార్లమెంటు నియోజకవర్గాల ఇన్చార్జిల సమావేశంలో పాల్గొన్న బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించారు. ఈ మేరకు బుధవారం గాంధీభవన్లో ఆయన జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 15 లోపు పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఏర్పాట్లు పూర్తి చేయాలని అధిష్టానం ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టి పి సి సి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధారసింగ్, శ్రీనివాస్ గుప్తా,యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.




శ్రీ శివమారుతి అయ్యప్ప దేవాలయంలో నిర్మించబోతున్న రాజగోపురం నిర్మాణానికి లికీర్తిశేషులు దాస రాజయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు దాస రమేష్ గారు 51,000 /- రూపాయలులిమరియు శివ శంకర్ గౌడ్ 11,000/- కొండే కృష్ణయ్య గా 11,000/-దేవాలయ అధ్యక్షులు శ్రీ లష్కర్ ఆంజనేయులు దాస కృష్ణయ్య గార్లకి ఇవ్వడం జరిగింది.ఒగ్గు కిషోర్, పాలది శివకుమార్ వర్కల బాలకృష్ణ పోతు రమేష్ వెంకట్ చారి సునీల్ పంతులు రవి పంతులు సంతోష్ పంతులు రాజగోపాల్ వెంకట్ చారి గార్లు పాల్గొన్నారు

## నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కల్తీ కల్లు బాధితులను పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...







**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ప్రాంతంలో కల్తీ కల్లు సేవించడంతో అస్వస్థతకు గురైన 13 మంది స్థానికులు రాందేవ్ రావు హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా వారిలో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో నిన్న రాత్రి వారిని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. బాధితులు త్వరగా కోలుకునేలా అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు వెంటనే అందించాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నిబంధనలు, పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు శివాజీ,రాష్ట్ర ఓబీసీ నాయకులు సీ.ఎచ్. శ్రీనివాస్ గౌడ్,సంతోష్ గుప్తా,ఫణీంద్ర శర్మ, ధార సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వివేకానంద నగర్ షిరిడి సాయి దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** గురువారం గురు పౌర్ణమి సందర్భంగా వివేకానంద నగర్ లోని శ్రీ శిరిడి సాయి బాబా దేవాలయంలో ఉదయము 7:00 గంటల నుండి 9:00 వరకు దత్త సాయి మూలమంత్ర సహిత ఆదిత్య హృదయ స్తోత్ర హవనము, గురు బలము కొరకు మరియు సంపూర్ణ ఆరోగ్య ప్రాప్తికి గోధుమలు మరియు దానిమ్మ గింజలతో విశేషంగా హెూమము నిర్వహించబడును. దత్త సాయి మూలమంత్ర హెూమము తదనంతరము 9:00 నుండి 12:00 వరకు సామూహిక సాయి సత్య వ్రతములు నిర్వహించబడును. ఈ హెూమముల , సాయి వ్రతమున కు కావలసినటువంటి పూజా ద్రవ్యములు అన్ని దేవస్థానము వారు సమకూరుస్తారు.ఈ పూజా కార్యక్రమాల లో పాల్గొనుటకు ఆలయ కమిటీ వారిని సంప్రదించి ముందుగా పేరు గోత్రమును నమోదు చేసుకోవలసిందిగా ఆలయ కమిటీ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## కేజ్వీల్ ట్రాక్టర్లు రోడ్డు పైన కనబడితే కఠిన చర్యలు తప్పవు




**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల,మండలం)** దమ్ము చక్రలు కలిగిన కేజివిల్ ట్రాక్టర్ లు రోడ్డు మీద కనబడితే కఠిన చర్యలు తప్పవని ఏర్గట్ల ఎస్సై పడాలా రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రం ఏర్గట్ల లోని రైతు వేదిక భవనం లో మండలంలోని ఎనిమిది గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యాజమానులతో బుధవారం సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..పొలాల్లోకి తీసుకెళ్ళే దమ్ము చక్రాలు కల్గిన కేజివిల్ ట్రాక్టర్ రోడ్ల పైన తిప్పొద్దని, దమ్ము చక్రలు కేజివిల్ ట్రాక్టర్ లతో రోడ్డులు పాడాయి పోతాయని, దీనితో రోడ్డు పైన ప్రయాణం చేసే ప్రయాణికులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఎస్సై అన్నారు. దమ్ము చక్రలు కలిగిన ట్రాక్టర్ లను షిఫ్టింగ్ వాహనం పై పొలాల్లోకి తీసుకెళ్లాలని ట్రాక్టర్ యజమానులకు సూచించారు.ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ లు రఘువిర్, శ్రీధర్, ట్రాక్టర్ యజమానులు, తదితరులు, పాల్గొన్నారు.



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏ ర్గట్ల మండలం)నిజామాబాద్ జిల్లాఏర్గట్ల మండల కేంద్రంలో ఏర్గట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రివర్యులు, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి సీతక్క గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఇట్టి కార్యక్రమములో టౌన్ కాంగ్రెస్ కార్యకర్తలు అత్యధికముగా పాల్గొన్నారు ( 9-7-25 )**

## పిల్లల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం బాధాకరం...

**● బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్ట పరిసరాల రాత్రి వేళలో లైట్లు లేక మరియు పరిసరాలు శుభ్రం లేక ప్రతిరోజూ పాఠశాల ప్రాంగణంలోకి పాములు వస్తుండడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతు న్నారు. విషయం తెలుసుకున్న వి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి బుధవారం పాఠశాలని పరిశీలించారు.ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ పాఠశాల కాంపౌండ్ వాల్ చుట్టు రాత్రి వేళల్లో వెలుతురు ఉండేలా లైట్లు అమర్చి, స్నేక్ రిపేలెంట్ పౌడర్ లేదా కిరోసిన్ పోసి పాములు ఇతర కీటకాలు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పిల్లల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మణ్, శివ సాగర్, కళ్యాణ్, వెంకటేశ్వర రావు, మున్నీర్, రాజు, అరవింద్, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు బాధితులను గుర్తించి ఆదుకునేందుకు అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఇంటింటి పర్యటన...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా, హైదర్ నగర్ పరిసర ప్రాంతాలలో గత ఆదివారం నుండి స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంత మంది అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, బాధితులు ఇంకా ఎక్కువ ఉండవచ్చునే అనుమానంతో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్,ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి సాయి చరణ్ కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి గత రెండు మూడు రోజులనుండి కల్లు తాగి వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి వారి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించి, వారిని వెంటనే నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంతమందికి అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరికి అనారోగ్య సమస్యలు బయటపడ్డాయి అని అన్నారు. వారికి బీపీ పడిపోవడం, వాంతులు, విరేచనాలు, వంటి లక్షణాలతో అస్వస్థతకు గురవ్వడంతో హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అన్నారు. అస్వస్థతకు గురైన రోగులకు తెలంగాణ ప్రభుత్వం నిమ్స్ లో ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని కాబట్టి కొంతమంది అవగాహన లేక సమస్య గురించి సమాచారం తెలియని రోగులను గుర్తించి వారిని నిమ్స్ హాస్పిటల్ కు తరలించామని అన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని, నిందితులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలామంది నిజాయితీగా వ్యాపారం చేసేవారు కూడా ఉన్నారని, ఒక్కరూ చేసిన తప్పుకు అందరిని నించించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, కొమ్ముల లక్ష్మమ్మ, శివ, బాబు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏర్గట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



ఈ రోజు ఏర్గట్ల మండల కేంద్రములో ఏర్గట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి ఆధ్వర్యములో జరిగింది. ఇట్టి సమావేశములో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలోన గ్రామములో ప్రజలకు వివిధ పథకాల ద్వారా వచ్చినా లబ్ది మరియు గ్రామాభివృద్ధి కై వచ్చిన నిధులు, ఇంకా కావలిసిన పనులు,నిధులు, అర్హత యున్నవారికి ప్రభుత్వ పథకాలను గుర్తించి వచ్చేటట్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మంజూరుకు కృషి చెయ్యడం గురించి, కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రజల వద్దకు కార్యకర్తలు బూత్ ప్రకారం ఇంటి ఇంటికి వెళ్లి సమస్యలు, ప్రభుత్వ పథకాలు అందని వివరాలు సేకరించటానికి సర్వే నిర్వహించే విషయాల పైన చర్చించుట జరిగింది. ఇట్టి సమావేశం తర్వాత ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్యాతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారి ఆదేశానుసారం నాయకుల చుట్టూ ప్రజలను రప్పించకుండా ప్రజల ఇంటి వద్దకే కాంగ్రెస్ కార్యకర్తలను పంపించి సమస్యలు తెలుసుకుని సర్వే చేసి పరిష్కారం చూపాలని ఉద్దేశ్యముతో రాష్ట్రంలోనే మొదటగా బాల్కొండ నియోజకవర్గంలో ఈ సర్వే నిర్వహించుట జరుగుతుంది. ఏర్గట్ల టౌన్ లో కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటి ఇంటి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. వారంలో సర్వే పూర్తి చేస్తామని అన్నారు. సర్వే మొదలు పెట్టని గ్రామాలలో కూడా బూత్ ప్రకారం ప్రారంభించాలని అన్నారు. గత %బ=ా% ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు ఇచ్చిన ఒక్కొక్కటి సరిదిద్దుతూ రేవంతన్న కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇచ్చిన వాగ్దానములు ప్రజలకు అందిస్తూ అర్హులు యున్న ప్రతి ఇంటిని ఆదుకొనే విధముగా కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ప్రతి ఒక్కరు వాస్తవాలు గ్రహించి రేవంతన్న కాంగ్రెస్ పాలనకు అండగా ఉండి మద్దతు తెలిపి అశ్విరిదించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున చేస్తున్న ఇంటి ఇంటి సర్వే కు సహకరించి ప్రజలకు యున్న ఇబ్బందులు, అర్హత యుండి అందని ప్రభుత్వ పథకాల గురించి తెలియజెయ్యాలని శివకుమార్ తెలిపారు. ఇట్టి సమావేశములో టౌన్ కాంగ్రెస్ కార్యకార్తలు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 10 జులై 2025



# వృశాంక్ రెడ్డిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** సత్తి ప్రదీప్ రెడ్డి స్వర్ణ లక్ష్మీ దంపతుల కుమారుడు చిరంజీవి సత్తి వృశాంక్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, శారదా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ గిరి బాల హాజరై ఆశీర్వదించారు. బుధవారం అనపర్తి ఎస్ఎన్ అర్ కళ్యాణ మండపంలో జరిగిన తెలుగు - వెలుగు తూ.గో.జిల్లా బ్యూరో సత్తి వెంకటరెడ్డి అరుణ దంపతుల మనుమడు వృశాంక్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు, మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులతో పాటు పలువురు ప్రముఖులు హాజరై చిరంజీవి వృశాంక్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) శ్రీ దేవి దంపతులు, సత్తి సంతోష్ రెడ్డి వాణి ప్రసన్న దంపతులు, సత్తి రోష్ని అశ్వితారెడ్డి, సత్తి వివిక్తా రెడ్డి,తేతల అయ్యప్ప రెడ్డి బ్రదర్స్ దంపతులు, సత్తి గంగాధర్ రెడ్డి నాగ పద్మ దంపతులు,ఏ సత్తి కాటవ రెడ్డి రెడ్డి సన్స్,మల్లిడి నాగిరెడ్డి దంపతులు, శివ సూర్య రెడ్డి, ప్రజల విజయ భాస్కర్ రెడ్డి దంపతులు, సాయి గణేష్ రెడ్డి రెడ్డి, అనపర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి: ఆర్‌డిఓ ఎం కృష్ణ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా జులై 09:** విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో )ఎం కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జీనియస్ పాఠశాలలో జరిగిన ఇన్వెస్ట్ చర్ సెర్మని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల ఓటింగ్ ద్వారా ఎన్నికైన స్కూల్ హెడ్బాయ్ హెడ్ గల్ మరియు స్కూల్ కెప్టెన్ వైస్ కెప్టెన్లకు సాచెసు మరియు బ్యాడ్జెస్ అందజేసి ఎన్నికైన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా సేవ చేయాలని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు చెడు మార్గాన్ని కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకున్నప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లా మరియు ప్రాంత ప్రజలకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం అన్ని వసతులతో విద్యను అందిస్తున్నందుకు వారిని అభినందించారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మా పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో పాటు విద్యను అందిస్తూ అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కార్యక్రమం అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మరియు డైరెక్టర్ తోట శ్రీధర్ ముఖ్య అతిథి (ఆర్ డి ఓ) ఎం కృష్ణారెడ్డి మరియు విశిష్ట అతిథి మందడి ఉపేందర్ రెడ్డిలను శాలువాతో సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తోట శ్రీధర్ , ప్రిన్సిపల్ బి స్వర్ణలత , వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ , ఏవో జి రవి,పి ఈ టి లు కే శ్రీకాంత్, కే కృష్ణకుమార్, రమేష్ మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిషోర్ బూసిపాటికు వైసీపీ దళిత నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**కడప జూలై 09:**-వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నూతనంగా నియమితులైన సీనియర్ నేత కిషోర్ బూసిపాటికి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.నగరంలోని స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అయనను సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సోషియల్ వెల్ఫేర్ ఫైనాన్స్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్,వైసీపీ మాజీ ఎస్సీ సెల్ ఛైర్మన్ వినోద్ కుమార్,వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,కార్పోరేటర్లు బాబు,త్యాగరాజు,కమలాపురం మాజీ సర్పంచ్ దానం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ..వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కడప జిల్లా నుంచి నియమి తులైన మొదటి దళిత నేత కిషోర్ అని,జిల్లా నేతకు ఇంతటి ప్రాధాన్యతనివ్వడం ద్వారా వైసీపీలో దళితులకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లయ్యిందన్నారు.కడప జిల్లా నేతకు అవకాశం కల్పించడం పట్ల దళిత సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాలు కప్పి అభినందించి స్వీట్లు పంచుకుని తమ హర్షాన్ని చాటుకున్నారు.అనంతరం వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన కిషోర్ బూసిపాటిమాట్లాడుతూ పార్టీకి తనను,తన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో సంయుక్త కార్యదర్శిగా నియమించినందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలకు తప్పక న్యాయం చేస్తానన్నారు.పార్టీ తరుపున ప్రజల సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. తన సేవలను గుర్తించి తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథరెడి,ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి ,మాజీ డిప్యూటి సిఎం అంజాద్ బాష,మేయర్ సురేష్ బాబు,మాజీ అర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి,వల్లూరు మాజీ జడ్పీటీసీ వీరారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ వైద్య విభాగం ఇసీ సభ్యులు డా.పెంచలయ్య,ఇతర నాయకులు మేసా ప్రసాద్,శ్రీరాములు,లారెన్స్,సంపత్, రమణ,కన్నయ్య,ప్రవీణ్,మహిళా సీనియర్ నాయకురాళ్ళు రత్నకుమారి,ఉపాధ్యక్షురాలు మల్లీశ్వరి,జ్యోతి,చైతల్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాలం ముందుకు వెళుతుంటే మృత్యువు దగ్గరకు వస్తునదని గుర్తు పెట్టుకో...




**యాదాద్రి భువనగిరి, జులై 09:** సంవత్సరానికి ఒక సారి పుట్టిన రోజు చేసుకుంటాం, కానీ అసలు విషయం మరచిపోతాము, అంటే ఆయుష్కాలంలో మరొక సంవత్సరం తగ్గిపోయిందీ అని గుర్తుపెట్టుకోవాలి.కాలం ముందుకు వెళ్తుంటే మృత్యువు దగ్గరకు వస్తున్నదని గుర్తు పెట్టుకోవాలి, కాలం కదిలిపోతుంటే భవిష్యత్తు వర్తమానం గాను, వర్తమానం భూతకాలం గాను మారిపోతుంటుంది. కనుక ఏదీ నిత్యం కాదు, శాశ్వతం కాదు.. ఇది సత్యమని భావించాలి...! "కఠోపనిషత్తు" లో నచికేతుడు చెప్పినట్లు ఈ జీవితం అనిత్యమైనది... ఎంత శ్రమపడ్డా, ఎన్ని అనుభవించినా, ఎంత ప్రోగుచేసినా ఒక నాటికి మృత్యువు అనేది%ౌ%అన్నింటిని బలవంతంగా విడిచిపెట్టి రమ్మంటు ంది...! అది తెలిసి కూడా ...అన్యాయం అక్రమాలకు పాల్పడి సంపాదన పేరుతో,ఎన్నో మోసాలకు ఒడిగతాము. కష్టపడి సంపాదించిన అన్నింటిని విడిచిపెట్టి జీవుడు దుఃఖంతో, బాధతో, ఏడుస్తూ దీనంగా, హీనంగా, ఒంటరిగా వెళ్ళిపోవాల్సిందే...! కాకపోతే మనం తీసుకెళ్లేది%ౌ% ఈ జీవితంలో కోరి సంపాదించుకొన్న సంచిత కర్మల, వాసనల మూటలను మాత్రమే...!ఇదే జీవిత సత్యం...!!

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి: ఆర్‌డిఓ ఎం కృష్ణ రెడ్డి




**యాదాద్రి భువనగిరి, జులై 09:** విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో )ఎం కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జీనియస్ పాఠశాలలో జరిగిన ఇన్వెస్ట్ చర్ సెర్మని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల ఓటింగ్ ద్వారా ఎన్నికైన స్కూల్ హెడ్బాయ్ హెడ్ గల్ మరియు స్కూల్ కెప్టెన్ వైస్ కెప్టెన్లకు సాచెసు మరియు బ్యాడ్జెస్ అందజేసి ఎన్నికైన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా సేవ చేయాలని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు చెడు మార్గాన్ని కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకున్నప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లా మరియు ప్రాంత ప్రజలకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం అన్ని వసతులతో విద్యను అందిస్తున్నందుకు వారిని అభినందించారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మా పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో పాటు విద్యను అందిస్తూ అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కార్యక్రమం అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి మరియు డైరెక్టర్ తోట శ్రీధర్ ముఖ్య అతిథి (ఆర్ డి ఓ) ఎం కృష్ణారెడ్డి మరియు విశిష్ట అతిథి మందడి ఉపేందర్ రెడ్డిలను శాలువాతో సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తోట శ్రీధర్ , ప్రిన్సిపల్ బి స్వర్ణలత , వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ , ఏవో జి రవి,పి ఈ టి లు కే శ్రీకాంత్, కే కృష్ణకుమార్, రమేష్ మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిర మహిళ శక్తి విజయోత్సవ సంబరాలు



**యాదాద్రి భువనగిరి, జులై 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని అన్ని గ్రామాల్లోని మహిళ సంఘాలు బుధవారం రోజున "ఇందిర మహిళ శక్తి విజయోత్సవ సంబరాలు"ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సంబరాలలో గ్రామ సంఘంలో చురుకుగా పని చేసిన మహిళ మూర్తులకు (ఓబీలను, సంఘం ద్వారా గౌరవం(అర్థిక, ఆరోగ్య, సామాజిక)పొందిన మహిళలకు సన్మానం చేసారు.అనంతరం మహిళ సంఘాలు చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి చర్చించారు. కార్యక్రమాలు : (1) వృద్ధుల సంఘాలు ఏర్పాటుగాను (60సంవత్సరాలపై బడిన వారు)(2)కిషోర బాలికల సంఘాల ఏర్పాటు (12 సం. నుండి 18 సం. లోపు వారు.(3)దివ్యాంగుల సంఘాల ఏర్పాటు ( సదరం సర్టిఫికెట్ ఉన్న స్త్రీ పురుషులు.(4)లోన్ భీమా/ప్రమాద భీమాపై అవగాహన కల్పించడం.(5)వడ్డీ లేని రుణాలు వివెల్ఆర్ చెక్కుల పంపిణీ.(6)ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన సంఘ సభ్యులకు అర్థిక సహాయం (బిఎల్,ఎస్ఎన్,సిఐఎఫ్)లోన్ రూపంలో ఇల్లు నిర్మాణం కోసం.(7)2024-25 సంవత్సరంలో గ్రామ సంఘం సాధించిన ప్రగతి.(8)2025-26 సంవత్సరంలో సాధించాల్సిన ప్రగతి కార్యక్రమాలు గురించి ఇందిర మహిళ శక్తి విజయోత్సవ సంబరాలు సందర్భంగా మహిళ సంఘాలలోని సభ్యులు చర్చించడం జరిగింది. సంఘ బంధం తాజామాజీ అధ్యక్షురాలిని తాజా అధ్యక్షురాలు, వీబీకే, మహిళ సంఘాల సభ్యులు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిప్పలపల్లి జనరంజన్, గ్రామ మహిళ సంఘం తాజా అధ్యక్షురాలు కోస్న పావని,గ్రామ మహిళ సంఘం తాజామాజీ అధ్యక్షురాలు దాచ శ్రీలత (వాసవీ), వీబీకే నోముల సరిత, మాజీ సర్పంచ్ కోస్న లక్ష్మమ్మ, సంఘం సభ్యులు కొమిరెల్లి భాగ్యమ్మ, కోస్న పెద్ద అనిత, కోస్న వైష్ణవి, బట్టు లక్ష్మమ్మ, కౌకుంట్ల సరిత,కొమిరెల్లి పావని, తోలుపునూరి స్వరూప, కోస్న మల్లమ్మ,బొంత రజిత,కోస్న అండమ్మ, సప్పిడి భారతమ్మ, ఓర్సు లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 09:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన కుటుంబాలను బుధవారం రోజున ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. మాదాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు జలిగం రాజు మాతృమూర్తి ఇటీవల మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుర్కపల్లి మండలం మరో కిరణాలు రిపోర్టర్ పుట్ట ఆంజనేయులు తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సైను శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి (ఏర్గట్ల, మండలం):** నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ ను మండలంలోని బట్ట పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సై సన్మానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడానికి తన వంతు సహకారం ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలయ్య శ్రీనివాస్ భూక్య రమేష్ నరేందర్ యాదవ్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన అప్పారావు




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి అప్పారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల సాధారణ బదిలీల్లో భాగంగా అశ్వారావుపేట ఎంపిడిఓగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ బదిలీ కాగా ఆయన స్థానంలో బి అప్పారావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అప్పారావు స్థానిక కార్యాలయంలో విధుల్లో చేరారు.

# నేడు పేటలో ఉచిత వైద్య, క్యాన్సర్ పరీక్ష శిబిరం



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు అనగా గురువారం ఉచిత వైద్య, క్యాన్సర్ ముందు జాగ్రత్త పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, నాయకులు జూపల్లి రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ స్థానిక(అశ్వారావుపేట) ప్రభుత్వ వైద్యశాలలో ఈ శిబిరం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో మ్యామోగ్రఫీ, ప్యాపు స్మియర్, ఛాతీ ఎక్స్‌రే, ఇసిజి, ర్యాండమ్ బ్లడ్ షుగర్, బిపి ఓరల్ పరీక్షలు, క్లినకల్ ఎగ్జామినేషన్ తదితర వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆలేరు తహసీల్దార్‌కి వినతిపత్రం ఇచ్చిన సిద్ధార్ధ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 09:** పూర్వంలో జాగీర్దార్-కాలంలో నిటి కాలువ,ఊట కాలువ, ఉన్నాయి. పాటిమీద పొలాలకు పంట కాలువ ఉండేది ,ఆ నక్షబాట ప్రకారం పంట కాలువ మీద నుండి బాట కల్పించాలని కోరుతూ,పాటి మీద, వ్యవసాయ రైతులకు కూలీలకు ట్రాక్టర్లకు, తీసుక వెళ్లడానికి వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నారని బాట కల్పించాలని కోరుతూ బుధవారం రోజు ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో ఆలేరు మండల తహసీల్దార్ ఆంజనేయులుకి ,వినతి పత్రం అందజేసిన కొల్లూరు గ్రామం ఎన్పిఎం,ఆదర్శ రైతు,సిద్ధార్థ గౌడ్.

గురువారం,
10 జులై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


# నేడు పాఠశాల పండగను విజయవంతం చేద్దాం

● ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం



**రామాపురం జులై 09:-**పాఠశాల వ్యవస్థకే అతి పెద్ద పండుగ రాష్ట్రవ్యాప్తంగా నేడు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశం లో పాల్గొని విజయవంతం చేద్దామని పిలుపు ఇచ్చిన ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ సయ్యద్ ముజహరుల్ హక్ రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో నేడు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశం పాఠశాల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు ఇది ఏ కీలక వేదికగా ఉంటుందన్నారు ఈ సమావేశంలో పాఠశాల బలోపేతానికి విద్యార్థి వికాసానికి సమస్యల పరిష్కారానికి దిక్సూదిగా నిలుస్తుంది అన్నారు.విద్యార్థుల ఉపాధ్యాయుల తల్లితండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిని నిర్మిస్తుంది దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి తల్లిదండ్రుల సమావేశం పండగ వాతావరణం లో నిర్వహించడం ఒక బృహత్తర కార్యక్రమం


# ఉపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి మృతి బాధాకరం

● నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి జూలై 09:-**రాయచోటి మండలం గొర్లముదివేడు గ్రామం బాలిరెడ్డిగారిపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు బసిరెడ్డి వెంకట సుబ్బా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సుబ్బారెడ్డి భౌతిక కాయాన్ని బుధవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు.అతనిమృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి,టి.టి.డి సలహామండలి మాజీ సభ్యుడు బసిరెడ్డి సిద్దారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి గంగిరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు బసిరెడ్డి సుబ్బారెడ్డి,నాయకులు రాజారెడ్డి, చలమారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి,బసిరెడ్డి పవన్ కుమార్ రెడ్డి,రవి శంకర్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, విశ్వనాధ రెడ్డి, మహేశ్వర,మనోహర్,శివ,మాదా చలపతి,వేముల వెంకటేష్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# చెన్నూరులో సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ కార్యకర్తలు




**చెన్నూరు జులై 09:-** దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సిపిఎం సిపిఐ పార్టీలు భారత్ బంద్ పిలుపునివ్వడంతో బుధవారం చెన్నూరు మండల వ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు బందుకు పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా మండల కేంద్రమైన చెన్నూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉదయం ధర్నా చేపట్టారు.అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం 26 వేల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి కేంద్రాల్లో అన్ని మ్యాపులను రద్దు చేయాలని అలాగే పేస్ మ్యాప్ కూడా రద్దు చేయాలని కోరారు.5సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లోని ఉండే విధంగా జీవో తీసుకురావాలని కోరారు.అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం మండల తాసిల్దార్ సరస్వతి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తులసమ్మ, పద్మ,రాధా,గుర్రమ్మ,లక్ష్మీదేవి అనేకమంది అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# ఘనంగా రిలయన్స్ బిపి మొబిలిటీ 5వ ఆవిర్భావ దినోత్సవం



**కడప జూలై 09:-**కడప నగరం బచుంపల్లి బైపాస్ నందు రిలయన్స్ బీపీ మొబిలిటీ 5వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జాగరణ మంచ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు సింగారెడ్డి కీర్తి చంద్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వ్యక్త కాల్వ సోమ కలానాథ్ రెడ్డి,సాఫ్ట్వేర్ భాను శంకర్ రెడ్డి లు హాజరయ్యారు.బుధవారం ఈ సందర్భంగా సింగారెడ్డి కీర్తి చంద్ రెడ్డి మాట్లాడుతూ రిలయన్స్ సంస్థ దేశీయంగా గొప్ప సంస్థ అని కొనియాడారు.జియో బిపి ఆవిర్భవించి ఐదు సంవత్సరాలు గడిచిన సందర్భంగా జియో బిపి యాక్టివ్ టెక్నాలజీతో కూడిన పెట్రోల్ డీజిల్ తయారుచేయబడుతుందన్నారు.ఈ టెక్నాలజీ ద్వారా వెహికల్ ఎక్కువ మైలేజ్ అలాగే మెయింటినెన్స తక్కువ అవుతుందన్నారు.ఈ ఇంధనాన్ని ఇతర బంకులతో పోలిస్తే ప్రతి పెట్రోల్,డీజిల్ లీటర్పై డిస్కౌంట్ కలదు అన్నారు ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆయన సభను ఉద్దేశిస్తూ మనం సరుకులు,ఇతరత్రా వస్తువులు వారి ప్రాంతాలలో ఉన్న కిరాణా షాపులలో కొని సర్క్యులర్ ఎకనామీ ను ప్రోత్సహించాలని పిలుపు ఇచ్చారు.బ్యాన్ అమెజాన్ బ్యాన్ ఫ్లిప్కార్ట్ అని నినాదం చేశారు.ఈ కార్యక్రమంలో కాశీనాథ్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లాభాల కోసం కాదు, రైతుల కోసం పోరాడిన వ్యక్తి జగన్

● వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి జులై 09:-**కష్టాలలో ఉన్న రైతులను పరామర్శించడానికి వైఎస్ఆర్ సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెళ్ళితే,ఏకంగా రైతులపై ఎస్ పి స్థాయి జిల్లా అధికారులు లాఠీ చార్జి చేయడం దుర్మార్గని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గతంలో మిర్చి రైతుల సమస్యలపైన,పొగాకు రైతుల గురించి ప్రతిపక్ష నేత జగన్ వెళ్లి మాట్లాడితేనే కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడిందన్నారు.మామిడి రైతుల కష్టాలను తెలుసు కునేందుకు ఈ రోజు చిత్తూరు జిల్లా బంగారుపాలెం పర్యటనకు వస్తున్నా మని చెప్పడంతో రెండు మూడు రోజులుగా ప్రభు త్వంలో చలనం వచ్చిందన్నారు.ప్రతి పక్ష నాయకుడిగా ప్రజల సమస్యలను, రైతుల పడుతున్న కష్టాలను తెలుసుకుని ప్రభుత్వానికి కళ్లు తెరిపంచడానికి జగన్ బంగారుపాలెం పర్యటన చేపడితే ప్రభుత్వం ఇన్ని ఆంక్షలు పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు.ఐదు వందల మంది రైతులు మాత్రమే రావాలని చెప్పడం ఎంత విడ్డూరమన్నారు. అభిమానం ఉన్న రైతులు,కష్టాలు చెప్పుకోవడానికి తరలి వస్తుంటే అడ్డుకుని,కెమెరాలతో ఫోటోలు తీసుకుంటున్నాం..రౌడీ షీట్లు తెరుస్తాం..కేసులు పెడదామని పోలీసులు బెదిరించడం,స్వయంగా ఎస్ పి స్థాయి అధికారులే రైతులపైన లాఠీ చార్జి చేసి రక్త గాయాలు అయ్యేటట్లు కొట్టడం ఎంతవరకు సమంజస మన్నారు.పూర్తిగా భారతదేశ రాజ్యాంగాన్ని విస్మరించి, కక్షపూ రితంగా వ్యవహరిస్తూ, సొంత రాజ్యాంగం సృష్టించుకుని రాచరిక,నియంత,సైనిక పాలన మాదిరిగా అరాచక పాలన సాగిస్తుండడం సరైన విధానం కాదన్నారు. వేలాదిమంది [illegible] మొహరింపచేసి,చెక్ పోస్టులు పెట్టి,రైతులను రానీయ కుండా ఆపడంతో పాటు స్వయంగా ఎస్ పి లే లాఠీ చార్జి చేయడం చాలా అన్యాయంగా కన్పిస్తోందన్నారు.రాజ్యాంగ విలువలను తాకట్టు పెట్టి,ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుండడం దురదృష్టకర మన్నారు. రాజ్యాంగంపైన ప్రమాణం చేసినప్పుడు మీరు ఏమని చేశారో ఒక సారి ఆలోచించు కోవాలని ఆయన కోరారు.అధికారులను బెదిరించుకుని,వాళ్ళను గుప్పెట్లో పెట్టుకోవడం ప్రజా స్వామ్య విలువలను కాలరాస్తున్నారన్నారు.రాజకీయ వేదికల కోసం కాకుండా రైతుల కోసం పోరాడుతుంటే కూడా ఈ రకంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలంలో ఎస్.సి లు కేక్ కట్ చేస్తే,వాళ్ళను పోలీసు స్టేషన్ కు పిలిపించి,భయభ్రాంతులకు గురిచేయడం మంచి పద్ధతి కాదన్నారు.ప్రతి విషయంలో అడ్డుగోలుగా




వ్యవహరించడం, గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర అన్ని పథకాల లోనూ,వ్యవస్థలలోనూ పూర్తిగా దిగజార్చడం దురదృష్ట కరమన్నారు. ఈ రోజు బంగారుపాలెం రైతులపైన ప్రభుత్వ వ్యవహరించిన తీరును చూస్తుంటే గతంలో హైదరాబాద్ బషీర్ బాగ్ లో రైతుల పైన కాల్పులు జరిపి,గుర్రాలతో తొక్కించిన సంఘటన గుర్తుకు తెస్తోందన్నారు.ఇప్పుడు మళ్లీ అదే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తోందని,రైతుల మధ్య చిచ్చులు పెడుతూ,రైతుల సమస్యలను పరిష్కరిం కుండా, కష్టాలు పడుతున్న రైతుల గోడు వినకుండా ,వాళ్ళ గొంతుకగా వినిపించే అవకాశం కలుగచే యకుండా ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించడం దుర్మార్గమని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.రైతులకు ఒక యేడాది రైతు భరోసాను కూటమి ప్రభుత్వం ఎగరగొట్టిందన్నారు. టమోటా,వరి, వేరుశనగ, ఖర్బూజా,దోస,అంతరపంటలకు,నేరేడు తదితర ఏ పంటలకు ఈ ఏడాది గిట్టుబాటుధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రైతుల గురించి,వారి సంక్షేమం గురించి ప్రభుత్వం పట్టించుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# టిడిపి ఏడాదిలోనే అభివృద్ధి,సంక్షేమం పరుగులు

● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి

● కుప్పం పరిశీలకులు గాజులు ఖాదర్ బాషా

**రాయచోటి జులై 09:-**చంద్రబాబు నాయుడు ఏడాది పరిపాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు పరుగులు తీస్తున్నాయని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచన మేరకు 17వ వార్డులో ఆయన బూత్ ఇన్చార్జీలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రంలోని ప్రజలందరూ ఇది మంచి ప్రభుత్వమని ఢంకా మోగించి చెబుతుంటే కూడా వైసిపి నాయకులు మతిభ్రమించి పిచ్చి మాటలు మాట్లాడటం సబబు కాదని తెలిపారు అభివృద్ధి సంక్షేమం వైసీపీ ప్రభుత్వంలో శూన్యమైన కూడా వైసిపి నాయకులు కొండంత గొప్పగా చెప్పుకోవడం జరిగిందని చెప్పారు




ఇకనైనా ఇలాంటి తప్పుడు మాటలు మానుకోవాలని వైసిపి నాయకులకు ఇతర పలికారు తల్లికి వందనం క్రింద తల్లి ఖాతాలో వారికి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున పడిన డబ్బులతో ప్రతి తల్లి తమ పిల్లల భవిష్యత్తును ఆలోచించి ఎంతో గొప్ప మనసుతో చంద్రబాబు నాయుడు గారు మా పిల్లలకు అండగా నిలిచారని దీవెనలు అందిస్తున్నారు పెన్షన్ దారులు కూడా ప్రభుత్వ అధికారులకు జీతాలు ఇచ్చే విధంగా ఒకటవ తేదీన మాకు పెన్షన్ అందిస్తున్న చంద్రబాబు నాయుడుకి ఎల్లప్పుడూ మా ఆశీర్వాదాలు ఉంటాయని పెన్షన్ దారులు అందరు కూడా దీవెనలు అందిస్తున్నారని తెలిపారు.వైయస్ జగన్ రెడ్డి ప్రభుత్వంలో వారి యొక్క దౌర్జన్యాలకు పరిశ్రమలు కూడా బయటికి వెళ్లిపోతే చంద్రబాబు నాయుడు మళ్ళీ పరిశ్రమలను వెనక్కి రప్పించి వారికి అన్ని విధాల సౌకర్యాలు కల్పించి మరియు కొత్త పరిశ్రమలను కూడా స్థాపించి తద్వారా నిరుద్యోగ సమస్యను తీర్చాలని ఎంతో కష్టపడుతు న్నారని తెలిపారు మహిళలకు ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్సు ప్రయాణం కూడా ప్రారంభమ వుతుందని తెలిపారు ప్రజల కోసమే తెలుగుదేశం ప్రభుత్వం.తెలుగుదేశం ప్రభుత్వమే ప్రజల కోసం అన్న విషయం ప్రతి ఒక్కరికి అర్థమవు తుందని తెలిపారు. మాజీ వీరభద్ర స్వామి కమిటీ చైర్మన్ ఎద్దుల లక్ష్మీప్రసాద్,తెలుగుదేశం పార్టీ నాయ కులు షాహుల్ హమీద్,రోఫా రఘు,రాజారెడ్డి మరియు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశ వైఖరిని నశించాలి : ఏఐటీయూసీ









**డోన్ టౌన్, జులై 09:** డోన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా డోన్ పట్టణంలో ఏఐటీయూసీ ప్రజా సంఘాలతో కలిసి భారీ ర్యాలీ సిపిఐ పార్టీ ఆఫీస్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ లో జరిగిన సమ్మెకు ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ అధ్యక్షులు అన్వర్ గారి అధ్యక్షతన జరిగినది .ఈ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సుంకయ్య జిల్లా వ్యవసాయ కార్మిక అధ్యక్షులు రాధాకృష్ణ డోన్ ఏఐటీయూసీ ఆల్టిక కార్యదర్శి అబ్బాస్ పాల్గొని వారు మాట్లాడుతూ దేశంలో మన ప్రధానమంత్రి ఇష్టమొచ్చినట్టుగా చట్టాలు మారుస్తూ 44 చట్టాలు ఉన్న చట్టాలను నాలుగు 4చట్టాలుగా మారుస్తూ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి కేంద్ర ప్రభుత్వం చూపిస్తుందని కార్పొరేట్ శక్తులకు ఆ దాని అంబానీ కొమ్ముకాస్తున్నారని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు అంగన్వాడీ లకు ఆశ వర్కర్లు లకు మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ సెక్షన్ లో కార్మికులకు కూడా టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని ఆ మాటకి కట్టుబడి ఉండాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలి ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో అన్ని ప్రజా సంఘాల కార్మికులతో ఒక రూపకల్పన చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామని వారు కొనియాడారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జులేఖ డోన్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి స్వర్ణలత మల్లికా జయలక్ష్మి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఉమా డోన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు భాస్కర్ కృష్ణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేంద్ర స్ట్రీట్ వండర్స్ యూనియన్ నాయకులు రవి తాఏస్ ఆటో యూనియన్ నాయకులు మెంటల్ కృష్ణ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**• ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి**


**దేవనకొండ జూలై 09:-**కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,12 గంటల పని విధానాన్ని రద్దుచేసి,ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. తిమ్మయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర లు డిమాండ్ చేశారు.బుధవారం వామపక్ష కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా దేవనకొండ లో అంగన్వాడి,ఆశ, హమాలి,ఆటో,రైతు,వ్యవసాయ కూలీలతో కలిసి హార్తల్ కార్యక్రమాన్ని ఏఐటియుసి,సిఐటియు జిల్లా నాయకులు ఎం.నరసరావు,ఎం.అశోక్ అధ్యక్షతన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద దాదాపు గంటసేపు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో 11 సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని, రైతులు,వ్యవసాయ కూలీలు,కార్మికులు,మహిళల చట్టాలను కాలరాస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేసి,వాటి స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చి రైతులను,కార్మికులను, వ్యవసాయ కూలీల నడ్డి విరిచేలా చేస్తున్నారని ఆయన ఆరోపించారు.కేంద్రంలో బిజెపి





ప్రభుత్వం ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్లకు ఈ దేశ సంపదను అప్పనంగా అప్పజెప్తున్నారని అన్నారు.దేశంలో పేదలకు ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి,చాప కంద నీరులా నీరుగారిస్తూ, కుట్రలు చేసి ఎత్తివేసే ప్రయత్నాలు బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడాలని వారు పిలుపునిచ్చారు.రైతులకు ఉరితాళ్ళలా తయారైన మూడు నల్ల చట్టాలు మరియు కార్మికుల పొట్టలు కొట్టే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలు అందించాలని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలని,డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలకు ప్రభుత్వమే గృహ నిర్మాణం చేపట్టాలన్నారు.భూములేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేదలకు ఆహార భద్రత కల్పించి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ బియ్యం ప్రతి ఒక్కరికి 10 కేజీలకు పెంచాలని,అన్ని రకాల నిత్యవసర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చేపట్టాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగాన్ని కాపాడాలని,దళిత ఆదివాసి మహిళల హక్కులను కాపాడాలని,మతోన్మాదానికి దూరంగా పేదలను ఉంచాలని,బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను ఆపాలని అన్నారు.వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత మరియు సంక్షేమ చర్యలను అందించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీదేవి తులసమ్మ నాగవేణి అనిత బడే సాహెబ్ రఫీ గోపాల్ గంగన్న వీరాస్వామి రామాంజి బజారి,గాజుల శ్రీనివాసులు,కోదండ హనుమప్ప,సుబ్బయ్య శెట్టి,యూసుఫ్ బాషా,మహబూబ్ బాషా,సూరి,నాగేష్ ,పాండు,రాయుడు నాగేంద్ర శ్రీనివాసులు జ్యోతిలక్ష్మి,లక్ష్మీదేవి,మంగమ్మ, వీరేంద్ర,బడే సాబ్,సుధాకర్, పురుషోత్తం మరియు మహిళలు పాల్గొన్నారు.

## బాలాపురంలో చోరీ







**వెల్దుర్తి, జూలై 09:**స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపురం గ్రామంలో మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనం జరిగినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన కృష్ణమోహన్ రెడ్డి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు ఇంటికి వేసిన తాళాలను పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువా తరాలు పగలగొట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మూడు తులాల బంగారం,రూ 1,10,000 నగదు, 20 తులాల వెండి, ఆరు లక్షల రూపాయల బాండ్లు దొంగలించబడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

# శ్రీసిటీని సందర్శించిన కేంద్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ బృందం

**• కార్మికుల గృహ నిర్మాణాలు, సుస్థిర పట్టణాభివృద్ధికి హామీ**

**తిరుపతి జూలై 09:-** కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ కటికితల, ఆ శాఖ సంయుక్త కార్యదర్శి (అమృత్ పథకం) ఇషా కాలియా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎన్.మౌర్య, సాంకేతిక సలహాదారు రోహిత్ కక్కర్ తో కలసి బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రణాళిక, ప్రస్థానం, పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. చర్చల సందర్భంగా, శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న సామాజిక వసతులపై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. గృహ సముదాయాలు, విద్యా వసతులు, షాపింగ్ కేంద్రాలు, ఇతర కీలక సౌకర్యాల గురించి హైలైట్ చేశారు. అలాగే ఇక్కడ అమలు చేస్తున్న సమర్థవంతమైన నీటి వనరుల నిర్వహణ, మురుగునీటి రీసైక్లింగ్, ఘన వ్యర్థాల నిర్వహణ, హరితహిత చర్యలు, ఇతర సుస్థిరత కార్యక్రమాలను వివరించారు. టౌన్షిప్ ల అభివృద్ధి ద్వారా "వాక్ టు వర్క్" ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, ఇందుకోసం అవసరమైన సహకారం అందించాలని కార్యదర్శికి విన్నవించారు. ప్రస్తుత పారిశ్రామిక కార్యకలాపాలు, భవిష్యత్తు విస్తరణ వ్యూహాలు, మౌళిక సదుపాయాలు, నివాస గృహాల డిమాండ్ ముఖ్యంగా డార్మిటరీలు మరియు తక్కువ ఆదాయ వర్గాలకు సరసమైన అద్దె గృహాలపై



శ్రీనివాస్ లోతైన చర్చల్లో పాల్గొన్నారు. ఇతర పారిశ్రామిక ప్రాంతాలలో విజయవంతమైన గృహ ప్రణాళికల నమూనాలను అధ్యయనం చేయాలని, కేంద్ర గృహ నిర్మాణశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా వినూత్న ప్రతిపాదనలతో ముందుకు రావాలని ఆయన శ్రీసిటీ బృందానికి సూచించారు. అనంతరం, పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల్లో పాల్గొన్న ఆయన, ప్రధానంగా మహిళా ఉద్యోగులకు చౌకధర అద్దె గృహాలను అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వ సహకారం, ఇతర అంశాలపై చర్చించారు. సమగ్ర పట్టణాభివృద్ధి మరియు గృహ నిర్మాణాల విషయంలో మంత్రిత్వ శాఖ నుండి పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కేంద్ర గృహనిర్మాణశాఖ ఉన్నతాధికారులు శ్రీసిటీ పర్యటనకు రావడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. వారి విలువైన సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని, ముఖ్యంగా సామాజిక మౌళిక సదుపాయాలు, గృహ వసతులను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల ద్వారా మౌళిక సదుపాయాలు మరియు కార్మిక నివాసాలకు సంబంధించి వారు తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం దక్కిందన్నారు. పర్యటనలో భాగంగా కేంద్ర కార్యదర్శి శ్రీనివాస్ శ్రీసిటీ పరిసరాలతో పాటు ఆల్స్టోమ్ పరిశ్రమలో తయారు అవుతున్న మెట్రో కోచ్ ల తయారీ విధానాన్ని పరిశీలించారు. అక్కడ పరిశ్రమ పనితీరు, ఇతర పారిశ్రామిక మౌళిక వసతులను పరిశీలించారు. అద్భుత ప్రణాళిక, కార్యాచరణతో రూపుదిద్దుకున్న శ్రీసిటీ పారిశ్రామిక మరియు ఆర్థిక కేంద్రాన్ని సందర్శించడం ఆనందంగా ఉందంటూ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఇక్కడి ప్రజలు, ఈ ప్రాంతం, దేశ శ్రేయస్సుకు ఇది ఎంతగానో దోహద పడుతుందన్నారు. శ్రీసిటీ మరింత వృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలను తమ మంత్రిత్వ శాఖ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యదర్శితో పాటు ఇతర సీనియర్ అధికారులు, సూళ్లూరుపేట RDO కిరణ్మయి పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే జరిమానా

**- అతిక్రమిస్తే జైలు శిక్ష తప్పదు : వెంకటాచలం సీఐ సుబ్బారావు**



**వెంకటాచలం, జూలై 09:** బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం, గుట్కా లేదా పాన్ ఉమ్మి వేస్తే నేరమని అతిక్రమిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని వెంకటాచలం సీఐ సుబ్బారావు హెచ్చరించారు.వెంకటాచలంలోని గురువారం బహిరంగ ప్రదేశాల్లో అంగళ్ళ వద్ద ప్రజలు తిరిగే పరిసర ప్రాంతాలలో విద్యాసంస్థల వద్ద సిగరెట్ తాగుతున్న గుట్కాలు నములుతున్న 5 మందిపై వెంకటాచలం మండలం సిఐ సుబ్బా రావు కేసులు నమోదు చేసి అదే విధంగా సిరిగేట్లు తాగిన గు ట్కాలు నమిలిన వాళ్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కొలను పాకలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**యాదాద్రి జూలై 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మీనా మాట్లాడుతూ మహిళలను చైతన్యవంతంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహిస్తుందని ఆమె అన్నారు. మహిళలు తమ కాళ్ళ మీద నిలబడి కుటుంబాన్ని పోషించుకోవడానికి పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి ఉత్పత్తుల కోసం బ్యాంకు ద్వారా లోన్లను మంజూరు చేసి మహిళలను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సీసీ సరస్వతి,వివోఏ,ఎస్పీ విజయ, రేణుక, లక్ష్మీ, వివోస్ అధ్యక్షులు అరుణ , సరిత, దేవి, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల భాను తేజ టీమ్, మహిళా సంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు





**• ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ నిర్వహించాలి: జడ్పీ సీఈవో నాసర రెడ్డి**

**వెల్దుర్తి,జూలై 09:**విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జడ్పీ సీఈవో నాసర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన వెల్దుర్తి మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో పర్యటించారు. గోవర్ధనగిరి సచివాలయం 1 పరిధిలో ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గురించి పర్సంటేజీ 14 శాతం తక్కువగా ఉండడంతో జడ్పీ సీఈవో నాసర రెడ్డి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ కి షోకాస్ నోటీస్ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా గ్రామంలో వీధులలో పారిశుద్ధ్యం లోపించిందని, అదేవిధంగా ఇంటింటికి చెత్త సేకరణ నిర్వహించడం లేదని గ్రామ ప్రజలు పేర్కొన్నారన్నారు. అనంతరం మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలతో అందరితో జడ్పీ సీఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ అన్ని సర్వేలపైన, ఐవిఆర్ఎస్ కాల్స్ పైన ప్రతి సెక్రటరీని ఘాటుగా మందలించడం జరిగింది. ప్రతి పంచాయతీ సెక్రెటరీ వారికి కేటాయించిన గ్రామాలలో తప్పకుండా నివాసం ఉండాలని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో పరిశుభ్రత పాలించకపోతే కేతన చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఇంటింటికి వెళ్లి తప్పకుండా చెత్త సేకరణ సేకరించాలన్నారు. చెత్త సేకరణ బాధ్యత పంచాయతీ సెక్రటరీ లదే అని ఆయన ఈ సందర్భంగా మరోసారి పేర్కొన్నారు. ప్రస్తుత సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికార దృష్టికి తీసుకొని వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుహాసినమ్మ, తహసిల్దార్ చంద్రశేఖర వర్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మునయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరి ణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగును ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

# ‘బ్రిక్స్’ దేశాలపై అగ్రరాజ్యం అక్కసు

కొన్ని దేశాల పెడధోరణులను బ్రిక్స్ వేదికగా దునుమాడటంలో భారత్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుంది. ఈసారీ అదే సాంప్రదాయం కొనసాగింది. బ్రెజిల్ రాజధాని రియోడీ జనిరోలో జరిగిన సదస్సులో దక్షిణార్ధ గోళానికి (గ్లోబల్ సౌత్) జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడంలోనూ, ఉగ్రవాదంపై గోడమీది పిల్లివాటం ప్రదర్శిస్తున్న పలుదేశాల వైఖరిని తూర్పారబట్టడంలోనూ భారత ప్రధాని ఏమాత్రం వెనుకాడలేదు సరికదా, ఈసారి అంతర్జాతీయ సంస్థలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను సైతం కడిగి పారేశారు. రెండు అగ్రదేశాల ప్రతినిధులు.. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ గైర్హాజరైన ఈ సదస్సును ముందుకు నడిపించడంలో ఆతిథ్య దేశం బ్రెజిల్‌తో కలిసి భారత్ కీలకపాత్ర పోషించింది.భద్రతామండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వంటి అంతర్జాతీయ సంస్థలు తమను తాము సంస్కరించుకోవలసిన ఆవశ్యకతను ప్రధాని చాటిచెబుతూ 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను 20వ శతాబ్దపు టైప్ రైటర్లతో నడపలేమని చురకలంటిం చారు. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇప్పటికీ అందని ద్రాక్షగా ఉందన్న విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులమందికి ఆయా సంస్థల్లో ప్రాతినిధ్యం లభించడం లేదని మండిపడ్డారు. దక్షిణార్ధ గోళానికి తగిన ప్రాముఖ్యం ఇవ్వలేని సంస్థలు సిమ్ కార్డు ఉండీ నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్లవంటివేనని ఎద్దేవా చేశారు. ఇదే సదస్సులో భాగంగా శాంతిభద్రతలపై జరిగిన సమావేశంలో ప్రధాని పహల్గాం ఉగ్రదాడిని నేరుగా ప్రస్తావిస్తూ, ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని, దానివల్ల నష్టపోయేవారినీ ఒకే గాటన కట్టకూడదని హెచ్చరించారు.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని



బ్రిక్స్ సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఖండించడం ఆహ్వానించదగిన పరిణామం. రియో డీ జనీరో వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతుండగానే అగ్రరాజ్యాధినేత అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు ఇచ్చే బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం పన్నులు విధిస్తామంటూ బెదిరింపులకు దిగడం ఆయన తెంపరితనానికి అద్దం పడుతోంది. బ్రిక్స్ దేశాలపై అమెరికాకు ఏనాటినుంచో కడుపుమంట ఉంది. సుమారు పాతికేళ్ల క్రితం బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో ‘బ్రిక్’గా ఏర్పడిన ఈ కూటమి ఇంతై, వటుడింతై అన్న రీతిలో అంతకంతకూ విస్తరిస్తోంది. 2010లో దక్షిణాఫ్రికా చేరికతో ‘బ్రిక్స్’గా పేరుమార్చుకున్న ఈ కూటమి ఇటీవలే ఈజిప్టు, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకూ చోటు కల్పించింది. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని గమనించిన మరో 20కి పైగా దేశాలు ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. బ్రిక్స్‌ను పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెరదించేందుకు ఏర్పడిన కూటమిగా అమెరికా, ఇతర ఐరోపా దేశాలూ భావిస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో చైనా, భారత్ ప్రాబల్యం పెరగడాన్ని అగ్రరాజ్యం జీర్ణించుకోలేకపోతోంది. డాలర్ పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న బ్రిక్స్ దేశాల అభిమతాన్ని తప్పుపడుతోంది. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామంటూ ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు ఈ కోణంలోంచి అర్థం చేసుకోవాలి. ప్రపంచ జనాభాలో 46 శాతానికి బ్రిక్స్ దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం వాటాను, చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటాను కలిగి ఉన్న బ్రిక్స్ కూటమిపై పాశ్చాత్య దేశాలు ఎంతోకాలంగా తృణీకార ధోరణి కనబరుస్తున్నాయి. జి7 దేశాలు అమెరికాకు సానుకూలంగా ఉంటే, బ్రిక్స్ మాత్రం ఎటువైపూ ఒరగకుండా, తనదైన రీతిలో స్వతంత్ర ప్రతిపత్తితో ముందుకు సాగుతుండటం అగ్రరాజ్యానికి సైతం మింగుడుపటడం లేదు.బ్రిక్స్ కూటమిలో ఉన్నంతమాత్రాన అమెరికాకు తాను వ్యతిరేకం కాదని తెలియజెప్పేందుకు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కలసి భారత్ క్వాడ్ కూటమిగా ఏర్పడిందన్నది గమనార్హం. బ్రిక్స్ కూటమి పాశ్చాత్య దేశాలకు అసూయ పుట్టించేదిగా ఉన్నా, ఈ కూటమి మేడిపండును తలపిస్తోందన్న సంగతిని విస్మరించకూడదు. కూటమిలోని సభ్యత్వ దేశాల మధ్య ఎన్నో రాజకీయ, సైద్ధాంతిక విభేదాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనా భారత్ మధ్య నెలకొని ఉన్న సరిహద్దు వివాదాల వంటివి కూటమి ఐక్యతకు తూట్లు పొడుస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు తమ మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకుని, ఆర్థిక, వ్యాపార బంధాలను బలపరచుకుంటే వర్ధమాన దేశాలకు చేయూతనిచ్చేందుకు ఆస్కారం కలుగుతుంది.

# ఏం ఒరగబెట్టారని శాంతి బహుమతి



ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్‌కు శ్వేతసౌధంలో విందు ఇవ్వడం, అనంతరం పాకిస్తాన్ ప్రభుత్వం నుండి అధికారికంగా ట్రంప్‌కి నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని సిఫార్సు చేయడం. ఇది జరిగి ఇరవై నాలుగు గంటలు గడవకముందే చంచల మనస్తత్వం, దూకుడు స్వభావం కలిగిన ట్రంప్ ఇరాన్ లోని మూడు అణ్వస్త్ర స్థావరాలపై (నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్) గత నెల (22–జూన్, –2025) మొదటిసారిగా తయారుచేసి పెట్టుకున్న బంకర్ బ్లస్టర్ బాంబులను ప్రయోగించి ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధంలోకి తన ప్రమేయం లేకున్నా సినిమాలలో తళుక్కున మెరిసే అతిథి పాత్రవలే వచ్చి ఇరాన్‌లో విధ్వంస రచన చేసి ప్రపంచ రాజకీయాలలో ఓ చెడు ముద్రను వేసుకున్నాడు. దీని ఫలితం బహుశా ఇజ్రాయెల్ పాలకులు గాని, దానికి వంతపాడే అమెరికా అధికార గణం కూడా ఇరాన్‌ను తక్కువ అంచనా వేయడమే.గత ఇరవై ఒక్క నెలలుగా ఇజ్రాయెల్ గాజాలో ఎంతటి నరమేధం సృష్టిస్తుందో ప్రపంచం మొత్తం రెండు కళ్ళు వెడల్పు చేసుకోని చూస్తూనే ఉంది. పాలస్తీనలో ఇప్పటి వరకు (18 జూన్, –2025 నాటికి) 57,800 మంది చనిపోయారని నివేదికలు తెలియజేస్తున్నాయి. వీరిలో అత్యధికంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు వీరెవరు ఇజ్రాయెల్ పైకి యుద్ధానికి నేరుగా వెళ్ళినవారు కాదు. అలా అని ఈ ఇరవై ఒక్క నెలల యుద్ధకాలంలో హమాస్ పూర్తిగా తుడిచిపెట్టుకనిపోయిందా అంటే సమాధానం లేని ప్రశ్న. అంటే ఇజ్రాయెల్ హమాస్‌పై యుద్ధం ప్రకటించి ఏం సాధించింది గాజా ప్రాంతం మొత్తాన్ని నేలమట్టం చేసింది. అక్కడి ప్రజల జీవితాల్ని ఛిన్నాభిన్నం చేసింది. ఇది చాలదన్నట్లుగా ఇరాన్‌పైకి ఆలోచన వచ్చిందే తడువుగా (13 జూన్, 2025 న) దాడికి ఆదేశాలివ్వడం నేతన్యాహు చేసిన రెండో అవివేకపు ఆలోచన.ఇరాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే త్వరగా లొంగిపోతుంది. అక్కడి పాలకులతో కాళ్ళబేరానికి రప్పించి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక చట్టం (ఎన్‌పిటి) మీద సంతకం చేయించుకోవాలని చూశారు. కానీ వారు అనుకున్నట్లుగా జరుగలేదు. ఫలితంగా రెండు వైపుల పది రోజుల పాటు (23 –జూన్, –2025 వరకు) జరిగిన యుద్ధంలో ఇరాన్ వైపు సుమారు ఎనిమిది వందల మంది, ఇజ్రాయెల్ వైపు వందమంది పౌరులు మరణించినట్లు సమాచారం. ఇక భౌతికంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడం చాలా కష్టమైన అంశం. గతంలో ఇజ్రాయెల్ అరబ్ దేశాలతో జరిగిన యుద్ధంలో (1967) కేవలం వారం రోజుల్లోనే గెలిచింది. మళ్ళీ ఇరాన్‌పై అలాగే గెలుస్తామని అనుకోవడం ఇజ్రాయెల్ చేసిన అతి పెద్ద పొరపాటు. ఈ పది రోజుల యుద్ధంలో ఇజ్రాయెల్ రక్షణ కవచం (ఐరన్ డోమ్) ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ మిసైళ్ళ ముందు తలొంచాల్సి వచ్చింది.

# కార్పొరేట్ లాభాల కోసమే గాజాలో మారణకాండ

ఏడాదిన్నరకు పైగానే గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతున్నది. ఇప్పటి వరకు 85 వేల టన్నుల బాంబులతో ఆ ప్రాంతాన్ని శిథిలాల కుప్పగా మార్చింది. 18 నెలల కాలంలోనే గాజాపై ఇజ్రాయెల్ జారవిడిచిన బాంబులు హిరోషిమాపై వేసిన అణుబాంబు శక్తి కంటే ఆరు రెట్లు ఎక్కువ. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 56 వేల మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయారని గాజా హెల్త్ మినిస్ట్రీ ప్రకటించింది. లక్షలాది మందికి గాయాలయ్యాయి. గాజా జనాభాలో సగం మంది నిర్వాసితులయ్యారు. వెస్ట్ బ్యాంక్‌లో కూడా వెయ్యి మంది పాలస్తీనియన్లు మరణించారు. అక్రమ సెటిల్‌మెంట్ కార్యకలాపాలు, హింస పెరిగాయి. ఈ చర్యలను ఇప్పటికే ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసిజె) ఆక్షేపించింది.దీన్ని జెనోసైడ్‌గా నిర్ధారించేందుకు అన్ని ఆధారాలున్నాయని చెప్పింది. అయితే ఈ మరణ మృదంగానికి, యుద్ధం దీర్ఘకాలం కొనసాగడానికి కారణాలను చెబుతూ ‘ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్’ పేరిట యుఎన్ స్పెషల్ రిపోర్టర్ ఫ్రాన్సెస్కా అల్బనీస్ యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు సమర్పించిన నివేదిక.. లాభాలకోసం కార్పొరేట్ కంపెనీలు చేసే దురాగతాలను మరోసారి ప్రపంచానికి తెలియజేసింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబిఎం వంటి ప్రసిద్ధ కంపెనీలు తమ ప్రయోజనాలకోసం గాజాలో జెనోసైడ్ కొనసాగేలా మద్దతుగా నిలుస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ సంస్థలు జెనోసైడ్, ఆక్యుపేషన్‌లో పాల్గొంటూ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది.గాజా సంఘర్షణలో 48కి పైగా కార్పొరేట్ సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటున్నట్లు ‘ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్’ నివేదిక పేర్కొంది. ఇందులో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబిఎం, పాలంటిర్ టెక్నాలజీస్, లాక్‌హీడ్ మార్టిన్, ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు ఉండడం గమనార్హం. ఈ నివేదిక ప్రకారం 2023 నుంచి టెల్ అవీవ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ 213 శాతం పెరిగి, 225.7 బిలియన్ డాలర్ల మార్కెట్ లాభాలను సాధించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఎఐకు డిమాండ్ పెరగడంతో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు లాభాలు పొందుతున్నాయి. 2023 నుండి ఇజ్రాయెల్ సైనిక వ్యయం 65% పెరిగి 46.5 బిలియన్ డాలర్లకు చేరడంతో ఆయుధ సంస్థలు సైతం లాభాల్లో నడుస్తున్నాయి.ఇజ్రాయెల్ ప్రభుత్వానికి క్లౌడ్ సేవలు అందిస్తున్న గూగుల్ క్లౌడ్ 2024 చివరి త్రైమాసికంలో 12 బిలియన్ డాలర్ల ఆదాయంతో 30 శాతం పెరుగుదలను, అమెజాన్ వెబ్ సర్వీసెస్ 28 బిలియన్ డాలర్ల ఆదాయంతో 19 శాతం పెరుగుదలను సాధించాయని నివేదికలో పొందుపరిచారు.పాలంటీర్ టెక్నాలజీస్, ఐబిఎం వంటి కంపెనీలు సైతం వివిధ సేవలు అందిస్తూ లాభాలను ఆర్జిస్తున్నట్లు తెలుస్తున్నది. ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ యుద్ధంకోసం ఇజ్రాయెల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేస్తూ గణనీయమైన లాభాలు ఆర్జిస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎల్బిట్ సిస్టమ్స్ లాభాలు 18.7 శాతం పెరిగాయి. ఎఫ్–35 ఫైటర్ జెట్లను సరఫరా చేసే లాక్‌హీడ్ మార్టిన్ సైతం లాభాల్లో ఉన్నది. గాజా,



వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్ ఇళ్లు, మసీదులు, ఇతర మౌలిక సదుపాయాలను కూల్చివేయడానికి క్యాటర్ పిల్లర్, వోల్వో వంటి కంపెనీలు భారీ యంత్రాలను సరఫరా చేస్తున్నాయి.బ్లాక్‌రాక్, వాన్‌గార్డ్ వంటి సంస్థలు.. మైక్రోసాఫ్ట్, అమెజాన్, పాలంటిర్, లాక్‌హీడ్ మార్టిన్‌లలో పెట్టుబడులు పెడుతూ ఈ విధ్వంసంలో పరోక్షంగా పాల్గొంటున్నాయి. ఈ నివేదికను ఇజ్రాయెల్, అమెరికా తిరస్కరించాయి. ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ను తొలగించాలని యుఎస్ సెక్రెటరీ జనరల్‌ను కోరాయి. అయితే ఇజ్రాయెల్‌తో వ్యాపార సంబంధాలను నిలిపివేయాలని కార్పొరేట్ కంపెనీలకు ఫ్రాన్సెస్కా అల్బనీస్ సూచించారు. బిడిఎస్ (బైకాట్, డివెస్ట్‌మెంట్, శాంక్షన్స్) ద్వారా ఒత్తిడి తెచ్చేందుకు ఆయా కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తులను బహిష్కరించాలని ఆమె పిలుపునిచ్చారు.

**– మహమ్మద్ ఆరిఫ్, 70131 47990**

# ఇది జస్ట్ హనీమూన్ పీరియడ్

**• రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది • ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుంది • భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ**



ఇంగ్లాండ్ సిరీస్‌తో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ స్టార్టింగ్ జర్నీ అదిరిపోయింది. రెండు మ్యాచ్‌ల్లో, నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 2 సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ సాధించాడు. కెప్టెన్సీ స్కిల్స్‌తో కూడా ఇంప్రెస్ చేశాడు. కానీ, భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం ఓ వార్నింగ్ ఇచ్చాడు. గిల్ ప్రస్తుతం "హనీమూన్ పీరియడ్"లో ఉన్నాడని, కానీ అసలైన సవాళ్లు ముందున్నాయని చెప్పాడు. తన 53వ బర్త్‌డే (జులై 8) సందర్భంగా ఈడెన్ గార్డెన్స్‌లో మాట్లాడుతూ.. గిల్ పెర్ఫార్మెన్స్‌ను దాదా మెచ్చుకున్నాడు. కానీ కెప్టెన్‌గా అతడికి అసలైన పరీక్షలు ఇంకా మొదలు కాలేదన్నాడు. కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్న రెండు మ్యాచ్‌ల్లోనే గిల్ టెరిఫిక్ పెర్ఫార్మెన్స్‌తో చెలరేగాడు. ఇప్పటికే మూడు సెంచరీలు (ఒక డబుల్ సెంచరీతో కలిపి) బాది, 146.25 యావరేజ్‌తో 585 రన్స్ చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ లో అతను కొట్టిన 269, 161 పరుగుల స్కోర్లు.. భారత్ 336 రన్స్ భారీ తేడాతో గెలవడానికి, సిరీస్‌ను 1-1తో సమం చేయడానికి కీలకంగా మారాయి. ఈ దెబ్బతో, ఒక టెస్ట్ మ్యాచ్‌లో హయ్యెస్ట్ రన్స్ చేసిన ఇండియన్ బ్యాటర్‌గా గిల్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. రాహుల్ ద్రవిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో నెలకొల్పిన 602 రన్స్ రికార్డును బ్రేక్ చేయడానికి గిల్‌కు కేవలం 18 పరుగులే కావాలి. గిల్ ఫామ్ చూసి, లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ తో పోలుస్తున్నారు. ఆస్ట్రేలియా దిగ్గజం బ్రాడ్‌మన్ 1936-37 యాషెస్ సిరీస్‌లో కెప్టెన్‌గా 810 రన్స్ చేశాడు. సిరీస్‌లో ఇంకా మూడు టెస్టులు మిగిలున్నాయి. 88 ఏళ్ల నాటి ఆ రికార్డును బ్రేక్ చేయాలంటే గిల్ ఇంకో 225 రన్స్ చేయాలి. ఇలాంటి ఫీట్స్ చాలా రేర్, కానీ ఇంతటి ప్రెజర్‌లో ఇదే ఫామ్ కొనసాగించడం ఈజీ కాదని గంగూలీ గుర్తుచేశాడు. గిల్ ఫామ్‌ను మెచ్చుకున్న గంగూలీ, ఈ జర్నీ ఎప్పుడూ ఇంత స్మూత్‌గా ఉండదని చెప్పాడు. "కెప్టెన్‌గా ఇది తనకు హనీమూన్ పీరియడ్ లాంటిది. కానీ, రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది" అన్నాడు. అంచనాలు పెరిగేకొద్దీ ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుందని గంగూలీ అభిప్రాయపడ్డాడు. భారత క్రికెట్‌లో టాలెంట్‌కు అస్సలు లోటు ఉండదని గంగూలీ అన్నాడు. ఒకరి తర్వాత మరొకరు ఎప్పుడూ ముందుకొస్తారని చెప్పాడు. "గావస్కర్, కపిల్, సచిన్, ద్రవిడ్, కుంబ్లే లాంటి లెజెండ్స్ తర్వాత మనకు కోహ్లీ వచ్చాడు. ఇప్పుడు గిల్, జైస్వాల్, ఆకాశ్ దీప్, ముఖేశ్, సిరాజ్ ఉన్నారు. ప్రతి జనరేషన్‌లో ఇలాంటి హీరోలు ఉంటారు" అని గంగూలీ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ, కోహ్లీ, అశ్విన్ వంటి సీనియర్ల ప్లేస్‌ను కొత్త కుర్రాళ్లు ఎంతో కాన్ఫిడెన్స్‌తో రీప్లేస్ చేస్తున్నారని మెచ్చుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారీగా గెలిచినంత మాత్రాన రిలాక్స్ అవ్వొద్దని గంగూలీ వార్నింగ్ ఇచ్చాడు. "ఇంకా సిరీస్ 1-1తోనే ఉంది. మరో మూడు మ్యాచ్‌లు ఆడాలి. లార్డ్స్‌లో టీమిండియా ఫ్రెష్‌గా స్టార్ట్ చేయాలి" అని అన్నాడు. కన్సిస్టెంట్‌గా ఆడటమే అసలు ఛాలెంజ్ అని, ఒక్క గేమ్‌తో సిరీస్ గెలవలేమని, ప్రతీ టెస్టు కొత్త ప్రెజర్‌ను తెస్తుందని గుర్తుచేశాడు. ఫ్యూచర్‌లో టీమిండియా హెడ్ కోచ్ అవుతారా అని అడిగితే, గంగూలీ వ్యూహాత్మకంగా ఆన్సర్ ఇచ్చాడు. ఆ ఆలోచన ఉందని చెబుతూనే.. "ఎవరైనా ఏదైనా కోరుకోవచ్చు, కానీ రియాలిటీ వేరు. చూద్దాం. దీని గురించి అప్పుడే మాట్లాడలేం" అని ముగించాడు.

# గిల్‌ను ఊరిస్తున్న పలు రికార్డులు



ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఈ పర్యటనలో పరుగుల వరద పారిస్తున్నాడు. తొలి టెస్టు టెస్టులో సెంచరీతో రాణించిన గిల్, ఎడ్జ్‌బాస్టన్ మ్యాచ్‌లో ఏకంగా రెండు ఇన్నింగ్స్‌ల్లో భారీ శతకాలతో అదరగొట్టాడు. ఇందులో ఓ డబుల్ సెంచరీ (263 పరుగులు) ఉంది. ఇక రానున్న మూడు టెస్టుల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే, గిల్ 95 ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది.తొలి రెండు టెస్టుల్లోనే గిల్ 500 పరుగుల మార్క్ దాటేశాడు. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 146.25 సగటుతో 585 రన్స్ చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉండడం విశేషం. దీంతో సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా టాప్‌లో కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో గిల్ అరుదైన రికార్డ్ బ్రేక్ చేసి, చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ఓ టెస్టు సిరీస్‌లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 974 పరుగులు చేశాడు. అలాగే ఇంకో 425 రన్స్ స్కోర్ చేస్తే, టెస్టు సిరీస్‌లో 1000 పరుగుల మార్క్ అందుకున్న తొలి బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం గిల్ ఉన్న ఫామ్‌కు ఈ పరుగులు చేయడం పెద్ద కష్టమేమీ కాదు. మరి రానున్న మూడు టెస్టుల్లో గిల్ ప్రదర్శన ఎలా ఉండనుందో చూడాలి! అలాగే టెస్టు సిరీస్‌లో అత్యధిక సెంచరీలు బాదిన భారత బ్యాటర్‌గానూ రికార్డ్ క్రియేట్ చేసే ఛాన్స్ గిల్ ముంగిట ఉంది. ఈ లిస్ట్‌లో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ 4 సెంచరీలతో టాప్‌లో ఉన్నాడు. గిల్ ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు సెంచరీలు బాదేశాడు. ఇంకో రెండు శతకాలు నమోదు చేస్తే ఈ రికార్డు సైతం బ్రేక్ చేస్తాడు.

# హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ అరెస్ట్

**• ఫ్రాంచైజీని బెదిరించారని ఆరోపణలు..**



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావును తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వివాదం నేపథ్యంలో జగన్‌మోహన్ రావుతో పాటు హెచ్‌సీఏకు చెందిన ఆరుగురు సభ్యులను బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీని జగన్‌మోహన్ రావు బెదిరించారనే విజిలెన్స్ సిఫార్స్ మేరకు సీఐడీ చర్యలు తీసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్ టికెట్ల వ్యవహారంలో ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్, హెచ్‌సీఏ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. అదనపు టికెట్ల కోసం హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు బెదిరింపులకు పాల్పడుతున్నాడని సన్‌రైజర్స్ హైదరాబాద్ లేఖ రాయడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రభుత్వం.. విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలతో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు.. హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌పై వచ్చిన అభియోగాలు వాస్తవమేనని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక నేపథ్యంలో తెలంగాణ సీఐడీ చర్యలు చేపట్టింది.సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంతో హెచ్‌సీఏకు కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రతీ ఏడాది కాంప్లిమెంటరీ పాసుల కింద ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హెచ్‌సీఏకు 10 శాతం టికెట్లు ఇస్తోంది. అయితే మరో 20 శాతం టికెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు బెదిరింపులకు దిగాడని సన్‌రైజర్స్ యాజమాన్యం ఆరోపించింది. 10 శాతం టికెట్లు తనకు వ్యక్తిగతంగా ఇవ్వాలని జగన్‌మోహన్ రావు డిమాండ్ చేసాడని, ఇబ్బందులకు గురి చేశాడని హెచ్‌సీఏకు రాసిన లేఖలో పేర్కొంది. ఈ లేఖ లీక్ కావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశమైంది. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ కార్పొరేట్ బాక్స్‌కు తాళాలు కూడా వేయించారని, ఈ ఘటన తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, ఇలా చేస్తే హైదరాబాద్ విడిపోతామని ఆ లేఖలో సన్‌రైజర్స్ హెచ్చరించింది.

# అగ్రస్థానంలో హ్యారీ బ్రూక్

**• రెండో స్థానంలో జో రూట్**
**• గిల్ ఆల్‌టైమ్ బెస్ట్ ర్యాంక్**
**• 807 రేటింగ్స్‌తో ఆరో స్థానం**
**• టాప్ 10లోకి దూసుకొచ్చిన గిల్**
**• ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్ విడుదల**

భారత్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 158 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ హ్యారీ బ్రూక్ నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న సహచరుడు జో రూట్‌ను వెనక్కి నెట్టేశాడు. హ్యారీ బ్రూక్ 886 పాయింట్లతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. రూట్ 868 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇద్దరి మధ్య 18 పాయింట్ల తేడా ఉంది. బ్రూక్ ర్యాంక్ పెరుగుదలకు ఇండియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో బాగా తోడ్పడింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో 99 పరుగులు చేశాడు. తర్వాత ఎడ్జ్‌బాస్టన్ ఇన్నింగ్స్ అతనికి మంచి ప్రశంసలు లభించాయి. రెండో టెస్టులో రూట్ విఫలమవ్వడంతో బ్రూక్‌కు మంచి ఛాన్స్ లభించింది. హ్యారీ బ్రూక్ 2022 నుంచి టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. తన కెరీర్ ప్రారంభంలోనే ఈ స్థానాన్ని సాధించాడు. బ్రూక్ ఇప్పటివరకు 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, ఇందులో 45 ఇన్నింగ్స్‌లలో 2619 పరుగులు చేశాడు. బ్రూక్ టెస్ట్‌లో 59.5 సగటుతో పరుగులు చేస్తున్నాడు. ఈ ఆటగాడు తన మూడు సంవత్సరాల కెరీర్‌లో 317 పరుగుల అత్యధిక స్కోరును సాధించాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ కేన్ విలియమ్సన్ 867 పాయింట్లతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. భారతీయ యశస్వి జైశ్వాల్ 858 పాయింట్లతో నాల్గో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా దిగ్గజం స్టీవ్ స్మిత్ 813 పాయింట్లతో ఐదో స్థానాన్ని నిలుపుకున్నాడు.ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. దీంతో అతని ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్ గణనీయంగా పెరిగింది. రెండు మ్యాచ్‌ల్లో అతని స్థిరమైన ప్రదర్శనతో 807 పాయింట్లతో 15 స్థానాలు ఎగబాకాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో అతని అద్భుతమైన సెంచరీలు ఈ పెరుగుదలలో కీలక పాత్ర పోషించాయి. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో పరుగుల వరద పారిస్తున్న గిల్ లేటెస్ట్ టెస్టు ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఏకంగా 15 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 10లోకి దూసుకెళ్లాడు. గిల్ ప్రస్తుతం 807 రేటింగ్స్‌తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ యంగ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (886 రేటింగ్స్) టాప్‌లోకి దూసుకెళ్లాడు. రూట్‌ను వెనక్కినెట్టి బ్రూక్ అగ్రస్థానం దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా 790 పాయింట్లతో 7వ స్థానంలో కొనసాగుతున్నాడు. భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఒక స్థానం దిగజారి బావుమాతో కలిసి ఏడో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక క్రికెటర్ కమిందు మెండిస్ 781 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ యువ వికెట్ కీపర్-బ్యాటర్ స్మిత్ టాప్ 10లోకి ప్రవేశించాడు. అద్భుతమైన ప్రదర్శనతో స్మిత్ 16 స్థానాలు ఎగబాకి ఇప్పుడు 753 రేటింగ్‌తో 10వ స్థానంలోకి చేరారు. రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే ఇంగ్లాండ్ 276 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయం పరుగులపరంగా టీమిండియా అతిపెద్ద విదేశీ విజయంగా నిలిచింది. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణించారు. రెండు ఇన్నింగ్స్‌లలో 269, 161 పరుగులు చేశారు. భారత జట్టు భారీ స్కోరు చేయడంలో రిషబ్ పంత్, రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించారు. ఇదే ఊపుతో లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్ ఉత్కంఠభరితమైన పోటీగా ఉంటుందని అంచనాలు ఉన్నాయి.




# అప్పు చెల్లించమంటే కేసు పెట్టింది

**లైంగిక ఆరోపణలపై యష్ దయాళ్ వివరణ**




తనపై వచ్చిన లైంగిక ఆరోపణలను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) పేసర్ యష్ దయాళ్ ఖండించాడు. ఈ ఆరోపణలన్నీ అసత్యమని తెలిపాడు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పరిచయమైన సదరు యువతి తన దగ్గర లక్షల్లో అప్పు తీసుకుందని, తిరిగి చెల్లించమంటే అసత్య ఆరోపణలతో కేసు పెట్టిందన్నాడు. తన ఐఫోన్‌తో పాటు ల్యాప్ కూడా దొంగలించిందని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులకు యష్ దయాళ్ ఫిర్యాదు చేశాడు. పెళ్లి పేరుతో తనను మోసం చేశాడని, లైంగిక సంబంధం పెట్టుకున్నాడని ఉజ్వల సింగ్ అనే యువతి ఆన్‌లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. శారీరకంగా, మానసికంగా తనను వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. గత ఐదేళ్లుగా తనను అన్ని రకాలుగా వాడుకున్నాడని, పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చే సరికి ముఖం చాటేసాడని తెలిపింది. ఇతర అమ్మాయిలతో కూడా యష్ దయాళ్ సంబంధాలు పెట్టుకున్నాడని ఆరోపించింది. యష్ దయాళ్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్స్, ఫోటోలు, వీడియో కాల్ రికార్డ్స్ వంటి పక్కా ఆధారాలు ఉన్నాయని కూడా వెల్లడించింది. రిలేషన్‌లో ఉన్న సమయంలో డబ్బులు తీసుకున్నట్లు కూడా పేర్కొంది. ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని, దాంతోనే ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. సదరు యువతి ఫిర్యాదుపై స్పందించిన సీఎంవో.. పూర్తి విచారణ జరిపి జూలై 21లోపు నివేదికను సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. సీఎంఓ ఆదేశాలతో ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు.. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 69 కింద యష్ దయాళ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. షాపింగ్ కోసమూ నా దగ్గర అప్పు చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలన్నీ నా దగ్గర ఉన్నాయి. ఆమెతో పాటు ఆమె కుటుంబానికి చెందిన ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతున్నా. మరికొందరి ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానం ఉంది.'అని యష్ దయాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సదరు యువతి పెట్టిన కేసును లీగల్‌గా ఎదుర్కొంటానని చెప్పాడు.

# గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్

**- విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు**

టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్'అని నవ్వులు పూయించాడు. ప్రస్తుతం కోహ్లీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఐపీఎల్ 2025 సీజన్ సందర్భంగా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటకు ముందు ఆకస్మాత్తుగా తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన వారం వ్యవధిలోనే కోహ్లీ తన నిర్ణయాన్ని ప్రకటించడంతో అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి.కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే శుభ్‌మన్ గిల్ సారథ్యంలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. కోహ్లీ లేని లోటును గిల్ తన బ్యాటింగ్‌తో భర్తీ చేశాడు. దాంతో తొలి టెస్ట్‌లో ఓడిన టీమిండియా.. రెండో మ్యాచ్‌లో చారిత్రాత్మక విజయాన్నందుకుంది.నా క్రికెట్ ప్రయాణంలో రవి శాస్త్రి కీలకమైన వ్యక్తి. ఆయన పట్ల నాకు ఎల్లప్పుడూ గౌరవం ఉంటుంది.'అని కోహ్లీ స్పష్టం చేశాడు.కెరీర్ ఆరంభంలో యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్‌లతో తనకు మంచి సంబంధం ఉండేదని గుర్తు చేసుకున్నాడు. 'మైదానం బయట, లోపల సీనియర్ ఆటగాళ్లతో నాకు మంచి రిలేషన్ ఉండేది. బెంగళూరులో జరిగిన నార్త్ జోన్ టోర్నీలో తొలిసారి నేను యువరాజ్ సింగ్‌ను కలిసాను. నేను భారత తరఫున ఆడటం ప్రారంభించనప్పుడు భజ్జు పా, జహీర్ ఖాన్ నాకు అండగా నిలిచారు. ఆటగాడిగా ఎదిగేందుకు సాయపడ్డారు. డ్రెస్సింగ్ రూమ్‌లో నన్ను బాగా చూసుకున్నారు. మైదానం బయట కూడా చాలా సరదాగా ఉండేవారు. లైఫ్ స్టైల్ గురించి అవగాహన కల్పించారు. వారితో ఉన్న బంధాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాను.



తెలుగు-వెలుగు



# సినీ నేపథ్యం ఉన్నంత మాత్రాన విజయాలు రావు : మనోజ్



చిత్ర పరిశ్రమలో వారసత్వం, నెపోటిజంపై ఎప్పటినుంచో జరుగుతున్న చర్చపై నటుడు మంచు మనోజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినీ నేపథ్యం ఉన్నంత మాత్రాన విజయాలు వాటంతట అవే రావని, పరిశ్రమలో నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. యంగ్ హీరో సుహాస్ నటించిన 'ఓ భామ అయ్యో రామ' చిత్ర ప్రీ-రిలీజ్ వేడుకకు హాజరైన మనోజ్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పరిశ్రమలో వారసత్వ నటులకే అవకాశాలు దక్కుతాయనేది ఒక అపవాదు మాత్రమే. సినిమా నేపథ్యం అనేది కేవలం పరిశ్రమలోకి రావడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. ఇక్కడ నిలబడాలంటే ప్రతిభను నిరూపించుకోవాలి, ప్రేక్షకుల ఆదరణ పొందాలి. అప్పుడే ఎవరైనా రాణించగలరు" అని అన్నారు. పెద్ద బడ్జెట్ చిత్రాలు, మల్టీస్టారర్ సినిమాలు విజయాన్ని నిర్ణయించలేవని ఆయన అభిప్రాయపడ్డారు.నటుడు సుహాస్ ప్రయాణాన్ని మనోజ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "యూట్యూబ్ నుంచి కెరీర్ మొదలుపెట్టి, కమెడియన్‌గా గుర్తింపు తెచ్చుకుని ఇప్పుడు హీరో స్థాయికి ఎదగడం సుహాస్ కష్టానికి నిదర్శనం. అతని ప్రయాణం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. తమిళ నటుడు విజయ్ సేతుపతిలా ఒకవైపు హీరోగా, మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణించడం అభినందనీయం" అని కొనియాడారు.కాగా, సుహాస్, మాళవిక మనోజ్ జంటగా నటించిన 'ఓ భామ అయ్యో రామ' చిత్రం రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. ఈ సినిమా జులై 11న థియేటర్లలో విడుదల కానుంది.

# మళ్లీ కలిసిన హిట్ కాంబో..

## ఆసక్తి రేపుతున్న సిద్ధూ కొత్త సినిమా




'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు అందుకున్న నటుడు సిద్ధూ జొన్నలగడ్డ, నిర్మాత నాగవంశీ మరోసారి చేతులు కలిపారు. ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో రాబోతున్న మూడో చిత్రానికి 'బ్యాడాస్' (%దీూణాూూ%) అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేశారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి ప్రేక్షకుల్లో అంచనాలను పెంచింది.విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సిద్ధూ జొన్నలగడ్డ సిగరెట్ తాగుతూ చాలా రా లుక్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఆయన లుక్ ఉంది. ఇక ఈ చిత్రానికి 'మధ్య వేలు పురుషుడిలా ఉంటే' (%×ట ఎఱ్ఱఎనఎశ్రీవ టఱఅస్త్రవతీ ఝం ఖ ఝఱ%) అనే క్యాప్షన్‌ను జోడించడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. టిల్లు సిరీస్‌లో కామెడీతో అలరించిన సిద్ధూ, ఈసారి పూర్తి భిన్నమైన పాత్రలో కనిపించనున్నారని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'క్షణం', 'కృష్ణ అండ్ హిస్ లీలా' వంటి విభిన్న చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రవికాంత్ పేరేపు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. హిలేరియస్ ఎంటర్‌టైనర్ల తర్వాత సిద్ధూ, విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడితో పనిచేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# సెక్రటరీ చేతిలో మోసపోయిన ఆలియా



ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మే 2022 నుంచి ఆగస్ట్ 2024 మధ్య వేదికా శెట్టి రూ.76 లక్షలు విలువ గల నకిలీ బిల్స్ ను తయారు చేసి, ఆ బిల్స్ పై ఆలియా భట్ సంతకాలు తీసుకుని వాటిని తన క్లోజ్ ఫ్రెండ్స్ అకౌంట్స్ లోకి ట్రాన్స్‌ఫర్ చేశారు వేదికా శెట్టి. ఈ రేండేళ్లలో వేదికా శెట్టి అక్షరాలా రూ.76 లక్షలను దుర్వినియోగం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే ఈ విషయంపై ఆలియా భట్ టీమ్ ఈ ఏడాది మొదట్లో కేసు నమోదు చేయగా, కేసు ఫిర్యాదైన తర్వాత నుంచి గత కొన్ని నెలలుగా ఆమె పరారీలో ఉన్నారు. మొత్తానికి పోలీసులు 5 నెలల పాటూ వెతికి వేదికా శెట్టిని బెంగుళూరులో అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో హాజరుపరిచాక అటు పిమ్మట వేదికా శెట్టి పోలీసులు జులై 10 వరకు కస్టడీకి తరలించారు. ప్రస్తుతం ఈ విషయంలో దర్యాప్తు కొనసాగుతంది. వేదికతో పాటూ ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన ఇతర వ్యక్తులపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే వేదికా శెట్టి చేసిన మోసం బయటికొచ్చాక ఆలియా తల్లి సోనీ రజ్దాన్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఆలియా భట్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ఆమె ఆల్ఫా మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 25, 2025న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో ఆలియాతో పాటూ శార్వరి వాఘ్ కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇది కాకుండా లవ్ వార్ మూవీలో కూడా ఆలియా నటిస్తున్నారు. వీటితో పాటూ మరికొన్ని సినిమాల కోసం కథలు వింటూ ఆలియా బిజీగా ఉన్నారు.

# సమంత-రాజ్ ఫొటోల దుమారం..



"ఏ మతమైనా చెప్పేది ఒక్కటే.. మన పనులతో ఇతరులను గాయపరచవద్దు. ఇదే జీవితంలో పాటించాల్సిన గొప్ప నియమం" ఇదీ బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు అర్ధాంగి శ్యామాలి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్న తాత్విక సందేశం. నటి సమంత తన భర్త రాజ్‌తో కలిసి ఉన్న వెకేషన్ ఫొటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే శ్యామాలి ఈ పోస్ట్ పెట్టడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.కొంతకాలంగా సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తూ, మంగళవారం సాయంత్రం రాజ్‌తో కలిసి దిగిన ఫొటోలను సమంత తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫొటోలు వైరల్ అయిన కాసేపటికే శ్యామాలి నుంచి ఈ తాత్విక స్పందన రావడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. భర్త ఫొటోల వల్లే ఆమె ఆవేదన చెంది, పరోక్షంగా ఈ సందేశాన్ని పంచుకుని ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.శ్యామాలి ఇలాంటి పోస్టులు పెట్టడం ఇదే మొదటిసారి కాదు. సమంత-రాజ్‌పై వార్తలు మొదలైనప్పటి నుంచి ఆమె సోషల్ మీడియా పోస్టులపై నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు. గతంలో "నమ్మకాన్ని ఒక్కసారి కోల్పోతే ఎంత ఖర్చు పెట్టినా తిరిగి పొందలేం" అని, "కాలం అన్నింటినీ బయటపెడుతుంది.. కర్మ సమాధానం చెబుతుంది" అని ఆమె పెట్టిన పోస్టులు కూడా అప్పట్లో వైరల్ అయ్యాయి.

# అదే నేను చేసిన పొరపాటు: హీరో సాగర్



బుల్లితెరపై విపరీతమైన క్రేజ్ ను సంపాదించుకున్న చాలామంది, ఆ తరువాత వెండితెర దిశగా అడుగులు వేశారు. ఇప్పటికీ ఈ పద్ధతి కొనసాగుతూనే ఉంది. అయితే అలా సీరియల్స్ వైపు నుంచి సినిమాల దిశగా వెళ్లినవారు అక్కడ ఎక్కువ కాలం పాటు పోరాడలేక వెనుదిరిగినవారే ఎక్కువ. కానీ హీరో సాగర్ విషయానికి వస్తే, పట్టువదలని విక్రమార్కుడి మాదిరిగా ఆయన తన ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉన్నాడు. అందువల్లనే ఆయన నుంచి 'ది 100' అనే మూవీ రాబోతోంది. ఈ నెల 11వ తేదీన థియేటర్లలో ఈ సినిమా దిగబోతోంది. బుల్లితెరపై పోలీస్ పాత్రలకి పెట్టింది పేరుగా సాగర్ కనిపిస్తాడు. వెండితెరపై కూడా అదే జోరును కొనసాగించడానికి ఆయన చేసిన ప్రయత్నంగా 'ది 100' కనిపిస్తుంది. రమేశ్ కరుటూరి -వెంకీ పూశడపు నిర్మాతలుగా వ్యవహరించిన ఈ సినిమాతో, రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సినిమాలో సాగర్ ఒక సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నాడు. ఆవేశం .. ఆదర్శం పుష్కలంగా కనిపించే పాత్ర ఇది. వినోదం .. సందేశం కలగలిసిన కంటెంట్ ఇది.

ఈ సినిమా ప్రమోషన్స్ లో సాగర్ మాట్లాడుతూ .. " నేను ఇక వెండితెరపైనే కనిపించాలని నిర్ణయించుకున్నప్పుడు, నాకు 'మిస్టర్ పెర్ఫెక్ట్'లో ఒక ముఖ్యమైన పాత్రను చేసే ఛాన్స్ వచ్చింది. ప్రభాస్ తరువాత స్థానంలో నా పాత్రకి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. కానీ అందులో వాస్తవం లేదని షూటింగు సమయంలోనే నాకు అర్థమైంది. దర్శకుడిని అడిగితే సరైన సమాధానం రాలేదు.



# సీనియర్ స్టార్స్ జోడీగా 'అభిరామి' హవా!

తెలుగులో సీనియర్ హీరోలతో ఒక సినిమా చేయాలంటే ముందుగా హీరోయిన్ గురించిన ఆలోచన చేయడమనేది చాలా రోజులుగా జరుగుతూ వస్తోంది. ఈ విషయంలో నిన్నమొన్నటి వరకూ శ్రియా .. కాజల్ .. తమన్నా కొంతవరకూ బెంగ లేకుండా చేశారు. అప్పుడప్పుడూ రమ్యకృష్ణ .. స్నేహ ఆదుకున్నారు. అయితే ఈ మధ్య కాలంలో కొత్తదనం కోసం గట్టి గాలింపే మొదలైంది. ఫలితంగా 'అభిరామి' తెరపైకి వచ్చింది. అభిరామి మలయాళ .. తమిళ .. కన్నడ సినిమాలలో కథానాయికగా నటించింది. తెలుగులోను థాంక్యూ సుబ్బారావు .. చార్మినార్ .. చెప్పవే చిరుగాలి వంటి సినిమాలలో కథానాయికగా ఇక్కడి ప్రేక్షకులను అలరించింది. ఆ తరువాత 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంటోని' సినిమాలోనే కేరక్టర్ ఆర్టిస్ట్ గా మెరిసింది. ఆ తరువాత 'సరిపోదా శనివారం' సినిమాలో చేసిన నాని తల్లి పాత్రలో ఆమె ఇక్కడి ఆడియన్స్ కి మరింత కనెక్ట్ అయింది.ఇక ఇటీవల వచ్చిన 'థగ్ లైఫ్' సినిమాలో ఆమె కమల్ సరసన నటించింది. ఈ పాత్ర కూడా ఆమెకి మంచి పేరును తెచ్చిపెట్టింది. వయసుతో పాటు గ్లామర్ పెరుగుతున్న కథానాయికల జాబితాలో త్రిష తరువాత అభిరామి కూడా ఉందని అంతా గ్రహించారు. అభిరామి అంటే అందం .. అందం అంటే అభిరామి అంటూ ప్రేక్షకుల నుంచి ప్రశంసలు కొట్టేసింది. అభిరామి ఆకర్షణీయమైన రూపమే ఇప్పుడు ఆమెకి యంగ్ హీరోల మదర్ గా .. సీనియర్ హీరోల సరసన అవకాశాలు తెచ్చిపెడుతున్నాయి. త్వరలో టాలీవుడ్ సీనియర్ హీరోల సరసన అభిరామి కనిపించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656